# రైతులను అన్ని విధాలుగా మోసం చేస్తున్న టిఆర్ఎస్

- ప్రభుత్వానికి నిరసనగా సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

దేవరకొండ, జూలై 12(తీన్మార్ న్యూస్):





దేవరకొండ నియోజకవర్గం అన్ని మండలాల్లో కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఎఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీపై అనర్హత వేటుకు నిరసనగా చేపట్టే "సత్యాగ్రహ దీక్ష"నీరుగార్చాలని, ఉచిత విద్యుత్ పై దృష్టి మరల్చాలని బిఆర్ఎస్ ప్రభుత్వ కుట్రలకు నిరసనగా టిపిసిసి అధ్యక్షులు ఎంపీ రేవంత్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం చింతపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యకమనికి ముఖ్య అతిథిగా బాలునాయక్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మోసపూరిత హామీలతో పాలన సాగిస్తుందని విమర్శించారు. ప్రభుత్వం రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయకుండా టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను వక్రీకరిస్తుందని ఆరోపించారు. రైతులకు రుణమాఫీ,దళితులకు మూడెకరాల భూమి, ఉద్యోగుల భర్తీ ఇలా ఎన్నో హామీలు ఇచ్చి అమలు చేయకుండా ప్రభుత్వం తెలంగాణ ప్రజలను మోసం చేస్తుందని ధ్వజమెత్తారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ, ఎకరానికి రూ.15వేల రైతుబంధు, రూ.500 లకే గ్యాస్ సిలిండర్, రూ.4000 పెన్షన్ తదితర ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తామని ప్రజలకు వాగ్దానం చేసిందని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ పథకాలన్నీ అమల్లోకి వస్తాయని స్పష్టం చేశారు. అన్ని విధాలుగా ప్రజలను, రైతులను మోసం చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని హెచ్చరించారు. అనంతరం బాలు నాయక్ పిలుపు మేరకు 7 మండలాలలో కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు, డిసిసి సభ్యులు, జడ్పీటీసీ లు, ఎంపీపీ లు, పిఏసిఎస్ చైర్మన్ లు, మండల పార్టీ అధ్యక్షులు, కార్యనిర్వాహక అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, బీసీ సెల్, మైనార్టీ సెల్, ఎంపీటీసీ లు, సర్పంచులు, పార్టీ కార్యకర్తలు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బగ్గుమన్న దేవరకొండ రైతాంగం



- వడ్త్య దేవేందర్ నాయక్

దేవరకొండ, జూలై 12(తీన్మార్ న్యూస్):

దేశానికి అన్నంపెట్టే రైతును, వ్యవసాయాన్ని తక్కువ చేసి మాట్లాడితే మెడలువంచి రేవంత్ రెడ్డి ముక్కును రైతులే నేలకు రాస్తారని దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్ మండిపడ్డారు. ఇటీవల తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రైతులకు 24 గంటల విద్యుత్ అవసరం లేదని చేసిన అనాలోచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ దేవరకొండ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దిష్టి బొమ్మను దగ్ధం చేసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వడ్త్య దేవేందర్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దార్శనిక పాలనలో వ్యవసాయ రంగం గత పాలకులు సృష్టించిన అవరోధాలను అధిగమించి నేడు వృద్ధిని సాధించి దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. అదే విధంగా ఆహార ధాన్యాల నికర ఉత్పత్తి కన్న అధికంగా పండించి అత్యవసర పరిస్థితుల్లో ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తూ అన్నపూర్ణగా అవతరించిందని అన్నారు. ఇలాంటి చెప్పుకోదగ్గ స్థాయిలో తెలంగాణ వ్యవసాయ రంగం వృద్ధిని సాధించడానికి కారణం రాష్ట్రంలో రైతులకు అందిస్తున్న నిరంతర ఉచిత విద్యుత్, రైతులు వ్యవసాయం చేసుకోవడానికి ప్రభుత్వం కల్పిస్తున్న అనేక సంక్షేమ పథకాల ద్వారానేనని గుర్తు చేశారు. అజ్ఞానం మితిమీరిన రేవంత్ రెడ్డిని రైతులే పట్టుకు వచ్చి ముక్కును నేలకు రాయిస్తారని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. వ్యవసాయంపై, ప్రభుత్వంపై ఇష్టాను సారంగా ఆరోపణలు చేసే ముందు సరైన అవగాహన ఉండాలని హితవుపలికారు. ఇలాంటి ఘటలు పునరావృతమైతే కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ రాష్ట్రంలో పుట్టగతులు ఉండబోవని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, యంపీపి జాను యాదవ్, సుభాష్ గౌడ్, జడ్పీటిసి మారుపాకుల అరుణ సురేష్ గౌడ్, వైస్ చైర్మన్ రహమత్ అలీ, రైతుబంధు అధ్యక్షలు శిరందాసు కృషయ్య, దేవరకొండ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పున్న వేంకటేశ్వర్లు, దేవరకొండ మండల అధ్యక్షుడు టి. వి.యన్ రెడ్డి, కౌన్సిలర్లు పొట్ట మురళి, రయిస్, పొన్నబోయిన భూదేవీ సైదులు, జయప్రకాశ్, వేముల రాజు, వెంకట్ రెడ్డి, శ్రీను, ఇద్దయ్య, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, వివిధ గ్రామాల రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉచిత విద్యుత్ ప్రవేశపెట్టిందే కాంగ్రెస్ పార్టీ

- మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి

పెబ్బేరు,జూలై 12(తీన్మార్ న్యూస్):

రాహుల్ గాంధీ మీద అనర్హతవేటుకి నిరసనగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు మండల కాంగ్రెస్ శ్రేణులు పెబ్బేరు మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ముందు నిరసన తెలిపి కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసి తదనంతరం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీ మీద అనర్హతవేటుకి నిరసనగా కాంగ్రెస్ అధిష్టానం నేడు సంకల్పదీక్షకు పిలుపునిస్తే బీజేపీ, బీఆర్ఎస్ కలిసి రేవంత్ రెడ్డి మాటలను వక్రీకరిస్తూ తప్పుడు ప్రచారం చేస్తూ రైతులపై మొసలికన్నీరు కారుస్తున్నాయని అన్నారు. రైతులకోసం ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రవేశపెట్టింది కాంగ్రెస్ పార్టీ అని, అధికారంలోకి వస్తే ఉచిత విద్యుత్ ఇస్తామన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యల్లో తప్పులేదని అన్నారు. రైతులకు రుణమాఫీ చేయకుండా వారిని మోసం చేసిన కేసీఆర్ ప్రభుత్వమే నిజమైన రైతు వ్యతిరేక ప్రభుత్వమని మండిపడ్డారు. రైతులకు 24 గంటల కరెంటు ఇస్తున్నామని చెప్పి ప్రైవేటు విద్యుత్ సంస్థల దగ్గర అధిక ధరలకు విద్యుత్ కొనుగోలు చేస్తూ కమీషన్లు దండుకుంటున్నారని, రైతులకు చాలీచాలని ఉచిత విద్యుత్ ఇస్తూ భారీ అవినీతికి పాల్పడుతుందని దుయ్యబట్టారు. రైతులకు వ్యవసాయ పనిముట్ల సబ్సిడీలు ఎత్తివేత, పెరిగిన ఎరువుల ధరలు, వడ్ల కొనుగోలులో నిర్లక్ష్యం, అకాలవర్షాలతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోకపోవడం కేసీఆర్ ప్రభుత్వం నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. కార్యక్రమంలో నాయకులు సురేందర్ గౌడ్, నరేందర్, తోమాలపల్లి మన్యం, కిసాన్ సెల్ అధ్యక్షులు



జగదీశ్వర్ రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షులు వెంకటరత్నం నాయుడు, ఎస్సి సెల్ జిల్లా కోశాధికారి ధూపం సర్వేష్, గౌని యుగంధర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ చంద్రశేఖర్, మండల యువ కాంగ్రెస్ నాయకులు వల్లపు రెడ్డి హేమంత్ రెడ్డి, జిల్లెల రామిరెడ్డి, గంధం సాయిప్రసాద్, నరసింహ్మనాయుడు, ద్వారపోగు వెంకటేష్, పరుశరాముడు, బొట్టు శ్రీను, రాజేష్, శివ, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ మిద్దె శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# పోటాపోటీగా బీఆర్ఎస్, కాంగ్రెస్ ధర్నా

- రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసిన బీఆర్ఎస్
- కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన కాంగ్రెస్

పాలేరు, జూలై 12(తీన్మార్ న్యూస్):

ఒకేసారి అధికార పార్టీ బీఆర్ఎస్, ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీ రోడ్ ఎక్కాయి. పోటాపోటీగా ర్యాలీలు తీసి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఒక పార్టీపై మరో పార్టీ విమర్శనాస్త్రాలు సంధించాయి. ఎవరు తగ్గలేదు. రైతుల పక్షపాతి మా పార్టీ అంటే, మా పార్టీ అంటూ రైతుల మద్దతు కోసం రోడ్ ఎక్కిన సంఘటన మంగళవారం పాలేరు నియోజకవర్గంలో చోటుచేసుకుంది.



**రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసిన బీఆర్ఎస్..**

మూడు గంటలు కరెంట్ చాలు అంటూ రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు చేశారంటూ బీఆర్ఎస్ పార్టీ ధర్నాకు పిలుపును ఇవ్వడంతో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా కూసుమంచి మండల కేంద్రంలో ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అధ్వర్యంలో బిఆర్ఎస్ శ్రేణులు రేవంత్ రెడ్డి దిస్టిబొమ్మతో శవయాత్ర నిర్వహించి అనంతరం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందాళ మాట్లాడారు రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, మళ్ళీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని, కెసిఆర్ ప్రభుత్వమే వస్తుంది రైతులకు కచ్చితంగా 24 గంటల ఉచిత కరెంట్ నిరంతర కొనసాగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, ఎంపీపీ భానోత్ శ్రీనివాస్ నాయక్ , మండల అధ్యక్షుడు వేముల వీరయ్య, ప్రధాన కార్యదర్శి ఎండీ ఆసిఫ్ పాషా, బీఆర్ఎస్ ఎంపీటీసీలు, సర్పంచులు, పిఎసిఎస్ చైర్మన్లు, రైతులు పాల్గొన్నారు.

**సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన కాంగ్రెస్..**

రైతులకు ఉచిత కరెంట్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని కాంగ్రెస్ నాయకులు అన్నారు. నేలకొండపల్లి మండల కేంద్రంలో విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమాన్ని చేపట్టింది. అనంతరం సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ బీజేపీకి బి టీమ్ అని మరోసారి నిరూపితమైంది అన్నారు. రాహుల్ గాంధీ పై అనర్హత వేటుకు నిరసనగా సత్యాగ్రహ దీక్ష పిలుపును నీర్గార్చడానికి, ఉచిత విద్యుత్ పైకి దృష్టి మరల్చాలని ప్రయత్నిస్తుందని దుయ్యబట్టారు. రైతు రుణ మాఫీ చేస్తామని చెప్పి మోసం చేసిన పార్టీ బీఆర్ఎస్ అన్నారు. 24 గంటల ఉచిత కరెంట్ పేరుతో రైతులను మోసం చేస్తుందని, 12 గంటల నాణ్యమైన విద్యుత్ ఇవ్వడం లేదని ఆ విషయాన్ని ఏ సబ్ స్టేషన్ కు వెళ్లిన నిజాలు తెలుస్తాయి అన్నారు. తొమ్మిదేళ్లు విద్యుత్ సంస్థలకు 60 వేల కోట్లు దోచిపెట్టారని విమర్శలు చేశారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గం సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని, నేలకొండపల్లి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కొరట్లగూడెం ఎంపీటీసీ రేగురి వాసవి, నేలకొండపల్లి మండల కాంగ్రెస్ నాయకులు దోసపాటి శేఖర్, కాంగ్రెస్ పార్టీ పాలేరు నియోజకవర్గం బీసీ సెల్ నాయకులు జెర్రిపోతుల సత్యనారాయణ, నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పగిడికత్తుల సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.



# పండుగ సాయన్న విగ్రహం ప్రతిష్ఠించాలి



మక్తల్, జూలై 12(తీన్మార్ న్యూస్):

మఖ్తల్ నియోజకవర్గ కేంద్రంలో ముదిరాజ్ ల ఆరాధ్య దైవం, తెలంగాణ రాబిన్ హుడ్ పండుగ సాయన్న విగ్రహం ప్రతిష్ఠించాలని నియోజకవర్గ ముదిరాజ్ సంఘం నేతలు మామిళ్ల పృథ్వీరాజ్, నవీన్ కుమార్, కార్తీక్ డిమాండ్ చేశారు. మఖ్తల్ మినీ ట్యాంక్ బండ్ వద్ద అన్ని కులాలకు సంబంధించిన నేతల విగ్రహాలు ప్రతిష్టించేందుకు చర్యలు చేపడుతున్న నేపథ్యంలో నియోజకవర్గంలో అత్యధిక సంఖ్యలో ఉన్న ముదిరాజ్ లకు సంబంధించిన పండుగ సాయన్న విగ్రహం ప్రతిష్ఠించాలని డిమాండ్ చేశారు. ఈ నెలాఖరులో పండుగ సాయన్న జయంతి ఉన్న నేపథ్యంలో విగ్రహ ప్రతిష్టాపన పై త్వరగా చర్యలు చేపట్టాలని కోరారు. పండుగ సాయన్న జయంతిని అత్యంత వైభవంగా నిర్వహించుకుందామని పిలుపునిచ్చారు. దండు గ్రామ మలుపు వద్ద ఆలయంలో పండుగ సాయన్న ప్రత్యేక పూజలు చేసేవారని చరిత్ర చెబుతోందని, అందుకు సూచనగా జాతీయ రహదారిపై దండు మలుపు సమీపంలో విగ్రహం ఏర్పాటు చేస్తే బాగుంటుందని సూచించారు. విగ్రహ ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ కలిసి రావాలని కోరారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న వరకటం జగన్నాథ్ రెడ్డి



మక్తల్, జులై 12(తీన్మార్ న్యూస్) :

మక్తల్ నియోజకవర్గంలోని ఆత్మకూరు మండలం, బాలకృష్ణపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ అమరియ నాయక్ తనయుడు జెనియ నాయక్ కిడ్నీ ప్రాబ్లంతో బాధపడుతున్న వ్యక్తికి చికిత్స నిమిత్తం రాష్ట్ర ఆర్థిక వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు సహకారంతో 2 లక్షల 50 వేల రూపాయలు ఎల్ఓసి ఇప్పించిన, విజే ర్ ఫౌండేషన్ అధినేత బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వరకటం జగన్నాథ్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జేనియ నాయక్ ను హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలోనూ పరామర్శించడం జరిగిందన్నారు. కుటుంబ సభ్యులకు నేనున్నానని ధైర్యం చెబుతూ, ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం జరిగిందన్నారు. మక్తల్ నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా వెన్నుండి ఓ అన్న ల ఆదుకుంటానని అన్నారు.

# వి త్రీ రిపోర్టర్ రాజు కుటుంబానికి ఆర్థిక సాయం

మక్తల్, జూలై 12(తీన్మార్ న్యూస్):

మక్తల్ మండలంలోని జక్లేర్ గ్రామానికీ చెందినా వి త్రీ రిపోర్టర్ కుటుంబానికి 10 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగిందని జోలాపురం ఎల్లప్ప అన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వి త్రీ నారాయణపేట జిల్లా స్టాఫ్ రిపోర్టర్గా పనిచేస్తున్న రాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రాజు కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నరేందర్ సాగర్, అనిల్ కుమార్, వెంకటేష్, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.



# వలిగొండ మండల వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ విజయవంతం





- విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది
- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు

వలిగొండ, జూలై 12(తీన్మార్ న్యూస్):

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు వలిగొండ మండల కేంద్రంలో విద్యారంగ సమస్యల పరిష్కారంకై విద్యాసంస్థల బంద్ లో భాగంగా వలిగొండ మండల వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న 5100 వేలకోట్ల స్కాలర్షిప్ ఫీజు రీయంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలన్నారు. అదే విధంగా పెండింగ్ లో ఉన్న 25వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలన్నారు రాష్ట్ర వ్యాప్తంగా 25 వేల మంది ఉపాధ్యాయులు ఖాళీగా ఉంటే విద్యార్థులకు ఏ విధంగా నాణ్యమైన విద్య అందుతుందని చెప్పి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అదే విధంగా పాఠశాలలు ప్రారంభమై నెల గడిచినా ఇప్పటికి పూర్తిస్థాయిలో రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా పాఠ్యపుస్తకాలు యూనిఫాంలు అందని పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్టుగా నిర్లక్ష్యం వ్యాధిస్తూ ప్రభుత్వ విద్యను దుర్వినియోగం చేసిన పరిస్థితి ఉందన్నారు ప్రభుత్వం వెంటనే ప్రభుత్వ పాఠశాల పై చర్య తీసుకుని పాఠశాలలను మౌలిక సౌకర్యాలు కల్పించాలన్నారు. విద్యారంగ సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోతే ఎస్ఎఫ్ఐగా పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ సిద్ధంగా ఉన్నామని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ నాయకులు మండల ఉపాధ్యక్షులు వేముల జ్యోతిబసు, మండల సహాయ కార్యదర్శి పోలేపాక విష్ణు, మండల నాయకులు బుగ్గ ఉదయ్, కిరణ్, సంజయ్, మనోజ్, శశి, శివ, తదితరులు పాల్గొన్నారు.

## డిండి పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సబ్ స్టేషన్ ముందు కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం





దేవరకొండ, జూలై 12(తీన్మార్ న్యూస్):

ఓటమి భయంతోనే టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి పై విద్యుత్ పై చేసిన వ్యాఖ్యలను అధికార (బిఆర్ఎస్) పార్టీ నాయకులు తప్పుదోవ పట్టిస్తున్నారని డిండి మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు ముడావత్ మల్లేష్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనలో భాగంగా ఒక్క సమావేశంలో పాల్గొన్నారు. రేవంత్ రెడ్డి విదేశాల లో సమావేశంలో మాట్లాడుతూ రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వవద్దని రేవంత్ రెడ్డి ఎక్కడ అనలేదని అన్నారు. ఒక ఎకరానికి నీరు పట్టాలంటే ఒక్క గంట కరెంటు ఉంటే చాలు మూడు ఎకరాలకు నీళ్ల పట్టాలంటే మూడు గంటల సమయం పడుతుందని అన్నారు. కేవలం విద్యుత్ సంస్థ దగ్గర కమిషన్ కొరకే 24 గంటలు కరెంటు రైతుల పేరుతో వాడుకుంటున్నారు. ఈ సమావేశంలో బీసీ అధ్యక్షులు లక్ష్మయ్య, మైనార్టీ అధ్యక్షులు పీర్ మొహమ్మద్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జంగ గిరీష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోలం వెంకటేష్, పొలం లక్ష్మణ్, మూడవత్ సతీష్ నాయక్, బల్మూరి సాయిబాబు, హరిచంద్, కాశన్న, కృష్ణయ్య, రాములు, జగన్, శివ, కిషన్, మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఓబీసీ సెల్ మండల కో కన్వీనర్ నియామకం

వలిగొండ, జూలై 12(తీన్మార్ న్యూస్):



ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ గోదా రాహుల్ పార్టీ కార్యకర్తలు అందరి సమక్షంలో పులిగిల్ల గ్రామానికి చెందిన బుగ్గ కృష్ణ ఓబీసీ సెల్ మండల కో కన్వీనర్ గా నియమించారు. ఈ సందర్భంగా బుగ్గ కృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి నా వంతు సహాయ సకారాలు పార్టీ అందిస్తాను మరియు ప్రతి గ్రామం తిరుగుతూ గ్రామ స్థాయిలో పార్టీ కోసం కష్టపడ్తాను మరియు నా పై నమ్మకం ఉంచి పదవీ ఇచ్చిన వారికి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుంభం అనిల్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పొత్నక్ ప్రమోద్, రాష్ట్ర నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్, బర్రె జహంగీర్, వాకిటి అనంత రెడ్డి, తుమ్మల యుగేందర్ రెడ్డి, గోదా శ్రీను, సిలివేర్ ఉపేందర్, పబ్బు శ్రీను, బుగ్గ వెంకటేష్ లందరికీ కృతజ్ఞతలు తెలియచేశారు.

## రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు వక్రీకరించారు

- మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ యువ నాయకులుకావలి రవి



మక్తల్, జూలై 12(తీన్మార్ న్యూస్):

టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి అమెరికా లో ప్రెస్ మీట్ లో మాట్లాడిన వ్యాఖ్యలని వక్రీకరించారని, కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల, ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఉత్తేజాన్ని చూసి బిఆర్ఎస్ నాయకులు ఓర్వలేక పోతున్నారని, బిఆర్ఎస్ పార్టీ కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని రాబోవు రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ కనుమరుగు కానుందనమక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ యువ నాయకులుకావలి రవిఅన్నారు. కాంగ్రెస్ రైతు పక్షపాతి అని ఉచిత విద్యుత్ ప్రవేశపెట్టింది కాంగ్రెస్ అని, రేవంత్ రెడ్డి నాణ్యమైన విద్యుత్ రైతులకు అందట్లేదని వాక్యానించారని దానిని బిఆర్ఎస్ వాళ్లు వక్రీకరించారని, ఇది సమంజసం కాదని కావలి రవి అన్నారు. రాబోవు రోజుల్లో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు రైతుల పక్షపాతి అయిన కాంగ్రెస్ పార్టీకి పట్టం కడతారని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వెంటనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ, రైతులకు నాణ్యమైన విద్యుత్ అందిస్తుందని తెలిపారు.

## రాహుల్ గాంధీ పై అనుసరిస్తున్న రాజకీయ కక్ష సాధింపు చర్యలకు నిరసన

- గాంధీభవన్ సత్యగ్రహ మౌన దీక్ష
- పాల్గొన్న దండు నరేష్

భువనగిరి జిల్లా ప్రతినిధి, జూలై 12(తీన్మార్ న్యూస్):

హైదరాబాద్ గాంధీభవన్ లో సత్యగ్రహ మౌన దీక్షలో ఐ న్ టి యు సి పట్టణ అధ్యక్షులు, సంపతన్న యువసేన రాష్ట్ర అధ్యక్షులు దండు నరేష్ కేంద్ర ప్రభుత్వం రాహుల్ గాంధీ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు చేసిన పాదయాత్ర వలన ప్రజలలో వచ్చిన ఆధారనను ఓర్వలేక కుట్ర పూరీతంగా కేసు పెట్టి రాజ్యసభ సభ్యత్వం రద్దు చేసి పైన ఇంకా ఎన్నో కేసులు పెట్టుతున్నారు కానీ ఎప్పటికి అయినా సత్యమే గెలుస్తుంది కచ్చితంగా రాహుల్ గాంధీ ఈ దేశానికి ప్రధాన మంత్రి అయితడు ఇవాళ ఈ దేశాన్ని పెట్టుబడిదారుల చేతుల్లో పెట్టి పేద ప్రజలను మోసం చేస్తుంది తప్పకుండా చేసిన తప్పుకు బిజెపి భారీ మూల్యం చెల్లించుకుంటుంది అని అన్నారు.



## ప్రకృతి విపత్తుల పైన కేంద్ర ఎన్డీఏ బృందాల అవగాహన సదస్సు





రాజాపేట, జూలై 12(తీన్మార్ న్యూస్):

రాజాపేట మండలంలోని పారుపల్లి గ్రామంలో పకృతి విపత్తుల పైన వరదలు, అగ్ని మంటలు, భూకంపాలు తదితర అత్యవసర పరిస్థితుల సమయంలో ఏ విధంగా వివరించాలి తనను తాను ఆత్మరక్షణ ఏ విధంగా చేసుకోవాలని అంశాల పైన కేంద్ర ఎన్డీఏబలగాలు బుధవారం ఉన్నత పాఠశాలలో ఆగాన సదస్సు నిర్వహించారు. గతంలో రాజపేట మండలంలో వరదలు వచ్చిన సందర్భంలో సింధు, బిందు అనే అమ్మాయిలు వరదల్లో కొట్టుకపోయి ప్రాణాలు కోల్పోవడం జరిగింది ఆ విషయమై కేంద్ర ఇండియా బలగాలు కారుపల్లి గ్రామంలో అలాంటి పరిస్థితుల పైన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల డిప్యూటీ తాసిల్దారు వెంకటేశ్వర్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి సంపత్ కుమార్, సర్పంచ్ ఎడ్ల స్వరూపా రామచంద్ర రెడ్డి, ప్రధాన ఉపాధ్యాయులు రాంప్రసాద్, ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీల్లో రాజకీయ చైతన్యం వస్తేనే అధికారంలోకి వస్తారు

- బీసీ ఐక్యవేదిక సభ్యులు



పెబ్బేరు,జూలై 12(తీన్మార్ న్యూస్):

బీసీల్లో రాజకీయ చైతన్యం వస్తేనే అధికారం వస్తుందని బీసీ ఐక్యవేదిక సభ్యులు అన్నారు. ఈ సందర్భంగా బీసీ ఐక్యవేదిక సభ్యులు బుధవారం పెబ్బేరు మండలంలో పర్యటించారు. పీసీసీ తలపెట్టిన బీసీ గర్జనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్ మాట్లాడుతూ ప్రజల బాధలు తెలుసుకోవడానికే రాహుల్గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేశారన్నారు. ఉదయపూర్ డిక్లరేషన్ ప్రకారం యువతకు బీసీలకు 50 శాతం పైగా సీట్లను కేటాయిస్తానన్న రాహుల్ గాంధీ ప్రకటనకు అనుసంధానంగా పీసీసీ బీసీ గర్జనకు పూనుకున్నదని, అలాగే బీసీ ఐక్యవేదిక ప్రకటించి మాజీ పీసీసీ అధ్యక్షుడు విహెచ్ హనుమంతరావు, ఓబిసి రాష్ట్ర అధ్యక్షులు కత్తి వెంకట్ స్వామి ఆధ్వర్యంలో ప్రతి జిల్లాకు తిరిగి బీసీ ఐక్యవేదిక ద్వారా ప్రజల్లోకి వెళ్లి బీసీలను ఏకం చేయాలని నిర్ణయించినందున, తెలంగాణలో జనాభా దామాషా ప్రకారం బీసీలకు సీట్లు కేటాయించి 54 శాతం ఉన్న బీసీలకు పెద్దపీట వేయాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తారని, తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీకి కృతజ్ఞతగా రాష్ట్రంలో ప్రజలంతా మద్దతుగా నిలిచి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ శంకర్ ప్రసాద్, మాజీ పీసీసీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, మాజీ మహిళా అధ్యక్షురాలు ధనలక్ష్మి, మాజీ యువత అధ్యక్షులు నందిమల్ల చంద్రమౌళి, చాంద్ పాషా, సురేందర్ గౌడ్, వెంకటేష్ సాగర్, సర్వేష్, మాజీ ఎంపిటిసి మన్యం, నరసింహ్మానాయుడు, రామన్ గౌడు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాతపల్లి చంద్రశేఖర్, నాగరాజు, మాలపల్లి శివకుమార్, పెబ్బేరు శీను, డి.వెంకటేష్, మిద్దె శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నివాళులర్పించిన రేషన్ డీలర్ల సంఘం

వలిగొండ, జూలై 12(తీన్మార్ న్యూస్):



వలిగొండ మండలం లోని తుర్కపల్లి(ఎం) గ్రామానికి చెందిన రేషన్ డీలర్ మేడి శెట్టి వెంకటయ్య పార్థీవ దేహానికి జిల్లా రేషన్ డీలర్ల అధ్యక్షులు ఎలగల రాజన్న పూలమాల వేసి నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో మండల రేషన్ డీలర్ల అధ్యక్షులు పాశం స్వామి, కార్యదర్శి ఎండి జహంగీర్, వివిధ గ్రామాల డీలర్లు కృష్ణారెడ్డి, రఘు నర్సింహ, గుండు నర్సింహ, నర్సింహ చారి, రత్నాయ్య, అంజయ్య, బొనగిరి నర్సింహ, బాలస్వామి, తదితరులు పాల్గొని వారి ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం వ్యక్తం చేశారు.

# కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపిన కాంగ్రెస్ శ్రేణులు

- ఉచిత విద్యుత్ నినాదం కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం రైతుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం
- రైతు డిక్లరేషన్ కి కట్టుబడి ఉన్నాం
- మల్ రెడ్డి రంగారెడ్డి
- ఉచిత విద్యుత్ పేరుతో అవినీతి కొనుగోళ్లకు పాల్పడుతున్న కల్వకుంట్ల కుటుంబాన్ని బహిష్కరించాలి
- ఉచిత విద్యుత్ ఇచ్చే పార్టీ కాంగ్రెస్ మాత్రమే చిలుక మధుసూదన్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం, జూలై 12(తీన్మార్ న్యూస్):**

ఉచిత విద్యుత్ విషయంలో అమెరికాలో రేవంత్ రెడ్డి నిర్వహించిన ఎన్నారైల సమావేశంలో మాట్లాడిన మాటలను కల్వకుంట్ల తారక రామారావు వక్రీకరించి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నాడని అట్టి మాటలను రైతులు వినే పరిస్థితి లేదని టిపిసిసి ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ విద్యుత్ కొనుగోళ్ళ విషయంలో అవినీతికి పాల్పడ్డారంటూ రేవంత్ రెడ్డి తెలియజేస్తే ఈ దగుల్బాజీ కేటీఆర్ ఉచిత విద్యుత్ ఇవ్వరని గోబేల్స్ ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు. ఉచిత విద్యుత్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని, రైతు సంక్షేమానికి కట్టుబడి ఉన్నది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని అన్నారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులకు ఓటమి భయం పట్టుకుందని, అందుకే ఇలాంటి తప్పు ప్రచారాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. రైతులకు నాణ్యమైన విద్యుత్ ఇవ్వకుండా, రైతు పండించిన పంటలను కొనుగోలు చేయకుండా, రైతులకు మద్దతు ధర ఇవ్వకుండా మోసం చేస్తున్న కల్వకుంట్ల కుటుంబాన్ని వచ్చే ఎన్నికల్లో తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, వచ్చాక వరంగల్ రైతు డిక్లరేషన్ ను అమలు చేస్తామని చెప్పారు. ఇంకోసారి రేవంత్ రెడ్డి పై అవాకులు చివాకులు మాట్లాడితే తరిమి కొడతామని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు భూపతి గళ్ళ మహిపాల్, చిలుక మధుసూదన్ రెడ్డి, బింగి దేవదాస్ గౌడ్, జెడ్పీటీసీ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి, సీనియర్ నాయకులు రాచర్ల వెంకటేశ్వర్లు, మండల మున్సిపల్ కాంగ్రెస్ పార్టీల అధ్యక్షులు జడల రవీందర్ రెడ్డి, ఆకుల ఆనంద్ కుమార్, కొత్తపల్లి జైపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మంకాల దాసు, కొంద్రు ప్రవీణ్ కుమార్, పాండురంగారెడ్డి, ఫిరోజ్, బోసుపల్లి విరేష్ కుమార్, గుత్తా రాజశేఖర్ రెడ్డి, పెద్ది గారి శ్రీకాంత్, సుబ్బురు మల్లికా, సబ్బురు పాండు, నాతి ప్రదీప్ గౌడ్, ఎర్పుల రాజు, మజ్జిగ లక్ష్మారెడ్డి, ఎన్ఎస్ యు ఐ నియోజకవర్గ ఇన్చార్జి నందకుమార్, సాయి తేజ, కిరణ్, సురేష్, సోహెల్ తదితరులు పాల్గొన్నారు.




## రాహుల్ గాంధీ గారిపై అనర్హత వేటుకు నిరసనగా గాంధీభవన్లో సత్యాగ్రహ మౌన దీక్ష



**ఇబ్రహీంపట్నం, జూలై 12(తీన్మార్ న్యూస్):**

దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ కి పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక బిజెపి చేస్తున్న కుట్రలకు నిరసనగా ఏఐసీసీ పిలుపుమేరకు బుధవారం రోజు ఏఐసీసీ సభ్యులు,తెలంగాణ కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెనర్, భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో గాంధీభవన్లో మహాత్మా గాంధీ విగ్రహం ముందు జరిగిన సత్యాగ్రహ మౌన దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు మర్రి నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మట్లాడుతూ బీజేపీ కక్ష సాధింపు చర్యలపై అందరం కలిసి పోరాటం చేస్తాం. కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ అని, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ సూచనలతో దేశాన్ని ఐక్యం చేయడంలో రాహుల్ తో కలిసి ముందుకు సాగుతాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, వివిధ నియోజకవర్గాల నాయకులు, కార్యకర్తలు తధితరులు పాల్గొన్నారు.

## సంగెం రాజు కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



**యాచారం, జూలై 12(తీన్మార్ న్యూస్):**

యాచారం మండల పరిధిలోని నానక్ నగర్ గ్రామంలో యాచారం మండలం బిఆర్ఎస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షుడు సంగెం రాజు, అన్నయ్య నానక్ నగర్ గ్రామం లో సంగేమ్ స్తైలాబ్ అస్వస్థతో బాధపడుతూ ఈ నెల తొమ్మిదో తేదీన మరణించాడు. ఆ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు, సంగెం రాజు కుటుంబాన్ని పరామర్శించారు. ఈ యొక్క కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కార్యదర్శి మడుపు వేణుగోపాల్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యూత్ వింగ్ రమేష్(టిల్లు ), మాజీ జెడ్పిటిసి రామచంద్రయ్య, బీసీ సెల్ అధ్యక్షులు రాజు, శ్రీశైలం, మల్లేష్, దంతుక జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీకి ప్రతి ఒక్కరు క్రుషి చెయ్యాలి

- ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కార్యదర్శి మడుపు వేణుగోపాల్
- మున్సిపల్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బొర్ర రమేష్



**యాచారం, జూలై 12(తీన్మార్ న్యూస్):**

ఇబ్రహీంపట్నం నియోజవర్గం, యాచారం మండలం నానక్ నగర్ గ్రామంలో బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. బిఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి సూచనల మేరకు నిర్వహించారు. గ్రామ అధ్యక్షులు నరసింహ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గ్రామ ఇంచార్జ్ మడుపు వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రతి కార్యకర్త కష్టపడి పార్టీ బలోపేతానికై క్రుషి చేయాలని కోరుకుంటూ కెసిఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరిస్తూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో మళ్లీ మరోసారి గులాబీ జెండా ఎగరేసి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి నీ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ యొక్క కార్యక్రమములో ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బొర్ర రమేష్ (టిల్లు), మాజీ జెడ్ పి టి సి రామచంద్రయ్య, బీసీ సెల్ అధ్యక్షులు సంగెం రాజు, శ్రీశైలం, మల్లేష్, యూత్ అధ్యక్షులు రాజు, సాయి ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ నేతృత్వంలో అభివృద్ధి,సంక్షేమం

**నిర్మల్,జూలై12(తీన్మార్ న్యూస్) :**

బీజేపీ రాష్ట కార్యవర్గ సభ్యుడు, నిర్మల్ మాజీ మున్సిపల్ చైర్మన్ అప్పాల గణెశిష్ తిరిగి సొంతగూటికి చేరుకున్నాడు. బుధవారం అటవీశాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి గులాబీ కండువా కప్పి అప్పాల గణెశిష్,వార్డు కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు ఆయన అనుచరులను బీఆర్ఎస్ లోకి ఆహ్వానించారు. అంతకుముందు బైల్ బజార్ నుంచి దివ్యా గార్డెన్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ అభివృద్ధి,సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే అగ్రగామిగా నిలుస్తుందని అన్నారు. దేశ వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీకి అనూహ్య స్పందన వస్తుందని తెలిపారు. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ తో పాటు ఇతర రాష్ట్రాలనుంచి కూడా వివిధ పార్టీలకు చెందిన నేతలు బీఆర్ఎస్ లో చేరుతున్నారని పేర్కొన్నారు. మరోవైపు కొత్తగా ఏర్పడ్డ నిర్మల్ జిల్లా అభివృద్ధిలో దూసుకుపోతుందని వెల్లడించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ అప్పాల గణెశిష్ లాంటి వారు సొంత పార్టీలోకి తిరిగి రావడం సంతోషంగా ఉందన్నారు. సమష్టిగా పని చేసి నిర్మల్ పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, ముధోల్ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి, ఎమ్మెల్సీ దండే విఠల్, జడ్పీ చైర్ పర్సన్ విజయలక్ష్మి రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గంద్రత్ ఈశ్వర్, జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ ఎర్రవోతు రాజేందర్, జిల్లా రైతు సమన్వయ సమితి చైర్మన్ వెంకట్రామ్ రెడ్డి, ,నిర్మల్ పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు మారుగొండ రాము తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో జర్నలిస్ట్ సాగర్ గౌడ్ కు ఘన సన్మానం



**ఆలేరు, జూలై 12(తీన్మార్ న్యూస్):**

పట్టణంలోని స్థానిక రహదారి బంగ్లాలో బుధవారం రోజున తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానుర్ బాబా ఆధ్వర్యంలో గౌడ ఐక్య సాధన సమితి యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా కన్వీనర్ గా నియామకమైన ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు, నమస్తే తెలంగాణ విలేఖరి దూడల సాగర్ కి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలోతెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు శనిగరం శ్రీనివాస్, చింతకింది వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యుడు పోతుగంటి సంపత్ కుమార్ గౌడ్, మహమ్మద్ జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం చేసిన కాంగ్రెస్ నాయకులు



**దామరచర్ల, జూలై 12(తీన్మార్ న్యూస్):**

టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలను వక్రీకరించి టిఆర్ఎస్ నాయకులు రోడ్లపై నిరసన కార్యక్రమాలను చేపట్టటం సిగ్గుచేటు అని దామచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా వారు నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పక్క రాష్ట్రాల నుంచి కరెంటును ఎక్కువ రేటుకు తీసుకొని దానిలో కమిషన్లు నొక్కేస్తూ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తున్నారని మొదటగా రైతులకు ఉచిత కరెంటును ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీపై తప్పుడు ఆరోపణలు చేస్తున్న టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీకి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదోతు నాగు నాయక్, సిపాయి నాయక్, పగిడి జీడయ్ యాదవ్, బత్తుల శ్రీనివాస్, గోపాల్, ఖాదర్, అల్లం నాగరాజు, శ్రీను నాయక్, దుర్గారావు, ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు, రవీందర్ రాయమల్లు, నెహ్రూ, పాండు నాగేశ్వరరావు నాయక్, భిక్షం చారి, ఆనంద్ నాయక్, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు ఎండి సద్దాం, శివ చరణ్ నాయక్, సుభాని, మధ, శివ కృష్ణ, దావీద్, మట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

## హిమాచల్‌ను కుదిపేసిన భారీ వర్షాలు

**సిమ్లా,జూలై12 :** భారీ వర్షాలతో హిమాచల్‌ప్రదేశ్ అతలాకుతలం అవుతోంది. ఇటీవలి వరదలు ఆ రాష్ట్రాన్ని అతలాకుతలం చేశాయి. పర్యాటకులకు ఆహ్లాదాన్ని ఇచ్చే ఆ ప్రదేశం ఇప్పుడు ప్రకృతి ప్రకోపానికి కేంద్రంగా మారింది. తాజా వర్షాలతో బియాస్ నది ఉప్పొంగిపోయింది. ఉగ్రరూపం దాల్చిన ఆ నది ప్రవాహ ధాటికి అన్నీ కొట్టుకు పోయాయి. కులు, మనాలీ మధ్య ఉన్న మూడవ నెంబర్ జాతీయ రహదారి కూడా ఆనవాళ్లు లేకుండా పోయింది. జూలైలోని మొదటి 10 రోజుల్లో ఏకంగా 200 శాతం అధిక వర్షపాతం నమోదయ్యింది. ఇంతటి భారీ స్థాయిలో వర్షం ఉందంటేనే పరిస్థితులు ఎలా ఉన్నాయో అర్థం చేసుకో వచ్చు. హిమాచల్‌ప్రదేశ్‌లో జూలై 1 నుంచి 11 మధ్య 249.6 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. ఇక్కడ సాధారణ వర్షపాతం 76.6 మిల్లీ మీటర్లుగా ఉంటుంది.

## ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంబించిన జెడ్పీటీసీ మర్రి నిత్యా నిరంజన్ రెడ్డి



**మంచాల, జూలై 12(తీన్మార్ న్యూస్):**

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, మంచాల మండల పరిధిలోని దాద్ పల్లి గ్రామంలో దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రం రంగారెడ్డి జిల్లా వారి ఆధ్వర్యంలో కిషోర్ బాలికలు, మహిళలకు టైలరింగ్, బ్యూటీషియన్ కోర్సులలో ఉచిత శిక్షణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మంచాల మండల జడ్పిటిసి మర్రి నిత్యా నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మర్రి నిత్యా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కోసం ఉచిత శిక్షణ తరగతులు ఏర్పాటు చేసి యువతులలో స్కిల్ డెవలప్ చేసి స్వయం ఉపాధి దిశగా ప్రోత్సహించడం కోసం ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో యువతులు మహిళలు పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. టైలరింగ్ కోర్సులు 45 రోజులు శిక్షణ, బ్యూటీషియన్ కోర్సులో 30 రోజుల శిక్షణతో పాటు శిక్షణ పూర్తయిన తర్వాత సర్టిఫికెట్ తో పాటు బ్యాంకు లోన్ తీసుకునే అవకాశం కల్పిస్తుందన్నారు. చిలుకూరు మహిళా ప్రాంగణం డిస్ట్రిక్ట్ మేనేజర్ శైల కుమార్, ఇన్స్ట్రక్టర్ గీత, మాట్లాడుతూ నైపుణ్యం గల ట్రైనర్స్ ద్వారా ఉచితంగా శిక్షణ ఇస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో దాద్ పల్లి సర్పంచ్ దోర్జి నాయక్, ఉపసర్పంచ్ శేఖర్ గౌడ్, అంగన్వాడి సూపర్వైజర్ అంగన్వాడీ టీచర్ పద్మ,ట్రైనర్స్ జ్యోతి, అరుణ, నాయకులు చందు నాయక్, గ్రామ మహిళలు, యువతులు తధితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో యాచర మండల కేంద్రంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం

- ఎస్ఎఫ్ఐ యాచర మండల అధ్యక్షులు విప్లవ్ కుమార్




**యాచారం, జూలై 12 (తీన్మార్ న్యూస్) :**

వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ పిలుపులో భాగంగా యాచారం మండల పరిధిలో ఉన్నటువంటి అన్ని ప్రభుత్వ,ప్రైవేటు విద్యాసంస్థల బంద్ విజయవంతంగా ముగిసింది అని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు విప్లవ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు విప్లవ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వొచ్చి తొమ్మిది సంవత్సరాలు గడిచిన కూడా ఏ ఒక్క ప్రభుత్వ పాఠశాల మెరుగుపడినటువంటి పరిస్థితి ఎక్కడా లేదు, అదే కాకుండా ఉన్నటువంటి పాఠశాలల్లో సరిపడా విద్యార్థుల్లెరని 400 పైగా పాఠశాలలు మూసివేసిన చరిత్ర బిఆర్ఎస్ ప్రభుత్వానిధీ అని అన్నారు. ప్రైవేటు, కార్పొరేటు పాఠశాలలో ఇష్ట రాజ్యంగా విపరీతమైనటువంటి ఫీజులు వసూలు చేస్తున్న గాని ప్రభుత్వం చూసి చూడనట్లు వ్యవహరిస్తుందని అన్నారు. కాబట్టి ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలలో మౌలిక వసతులను కల్పించాలి. కేజీ టూ పీజీ ఉచిత విద్యను అందించాలి. మన ఊరి మనబడి పథకాన్ని అన్ని పాఠశాలలో వర్తింపజేయాలని అన్నారు. అలాగే ఖాళీగా ఉన్నటువంటి టీచర్, లెక్చరర్లు, పోస్టులను భర్తీ చేయాలి, ప్రభుత్వ వసతి గృహంలకు సరిపడా నిధులు కేటాయించి మౌలిక వసతులను ఏర్పాటు చేయాలి. అలాగే ప్రభుత్వ పాఠశాలలో పలు విద్యాసంస్థలలో అందిస్తున్నటువంటి నాసిరకపు బియ్యాన్ని నిలిపివేసి నాణ్యమైనటువంటి భోజనాన్ని అందించాలి. పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్, వెంటనే విడుదల చేయాలని, నూతన జాతీయ విద్య విధానాన్ని రద్దుకై అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా లక్షల మంది విద్యార్థిని సమీకరించి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు వికాస్, వంశీ, భగత్, శేఖర్, రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# దామరచర్లలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**దామరచర్ల, జూలై 12(తీన్మార్ న్యూస్):**

కాంగ్రెస్ పార్టీ పి.సి.సి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రైతుల పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.ఆర్ మరియు మిర్యాలగూడ నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావుల పిలుపు మేరకు దామరచర్ల మండల కేంద్రం నందు ధర్నా నిర్వహించి, రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ ను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, జిల్లా డి.సి.యం.ఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణ రెడ్డి, మాజీ ఉర్దూ అకాడమి డైరెక్టర్ ఎం.డి యూసుఫ్, జిల్లా రైతు సమితి సభ్యులు కుందూరు వీరకోటిరెడ్డి, జడ్పీటీసీ లలిత హాతిరాం నాయక్, పడిగపాటి పెద కోటిరెడ్డి, వైస్ యం.పి.పి కటికం సైదులురెడ్డి, కో ఆప్షన్ సభ్యులు నాగుల్ మీరా, కిషన్ నాయక్, పాచ్చు నాయక్, ప్రకాష్ నాయక్, శ్రీనివాసరెడ్డి, బాల శ్రీనివాస్ నాయుడు, కొండారపు బ్రదర్స్, సోమయ్య, సత్యనారాయణ, లింగారెడ్డి, బాల సత్యనారాయణ, దామరచర్ల మండల యువజన విభాగం అధ్యక్షులు బైరం గోపి, ఆర్.సైదులు, రామ్ రెడ్డి, రవీందర్ నాయక్, కృష్ణయ్య, దస్రు నాయక్, రామ్ సింగ్, లాలు, సంపత్, రమేష్ నాయక్, వినోద్ నాయక్, కొండలు, హాజీ, రఫీ, గురవయ్య, రైతులు, పార్టీ శ్రేణులు, సర్పంచులు, ఎంపీటీసీ తదితరులు పాల్గొన్నారు.



## కొత్తజాల నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణం కోసం భూమి పూజ



**రాజాపేట, జూన్ 12(తీన్మార్ న్యూస్):**

మండలంలోని కొత్తజాల గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనమునకు గ్రామ సర్పంచ్ ఠాకూర్ ధర్మేందర్ సింగ్, భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, ఎంపీటీసీ సుమలత లక్ష్మారెడ్డి, సింగారం సర్పంచ్ కరుణాకర్ రెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ కోటగిరి పాండరి, మండల ఉపాధ్యక్షుడు ఉపేందర్ సింగ్, టిఆర్ఎస్ అధ్యక్షులు మైపాల్, పంచాయతీ సెక్రెటరీ మమత, పిఆర్ ఏఈ పూర్ణచంద్రరావు, వార్డ్ సభ్యులు కాయతి వందన, సంతోషా లక్ష్మీపతి చారి, కొత్త బాల్రెడ్డి, కాకల్ల కవిత కనకయ్య, చెప్పాల మహంకాళి, చెప్పాల రాజయ్య, గ్రామస్తులు మాసిరెడ్డి మల్లారెడ్డి, జలీల్, ప్రతాపరెడ్డి, సురేష్, గ్రామస్తులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## తాజ్పూర్ గ్రామంలో రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం



**భువనగిరి, జూలై 12(తీన్మార్ న్యూస్):**

మండలంలోని తాజ్పూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి రైతుల పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు భువనగిరి శాసనసభ్యులు పైళ్లా శేఖర్ రెడ్డి పిలుపు మేరకు తాజ్పూర్ గ్రామంలో ధర్నా నిర్వహించి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ర్యాకల శ్రీనివాస్, పార్టీ నాయకులు ఓరుగంటి రమేష్, కోట గోవర్ధన్, గంజి సందీప్, ఓరుగంటి ప్రవీణ్, ర్యాకల నరసింహ, ఎస్కే హైమద్, బీట్కూరి బాలరాజు, బిట్కూరి లక్ష్మణ్, పల్లెపాటి రామస్వామి, పల్లెపాటి కృష్ణ, ఓరుగంటి కృష్ణ, బీట్కూరి బిక్షపతి, దేవునూరి భాస్కర్, బొమ్మరపు నవీన్, పల్లెపాటి సాయి, ఓరుగంటి నాగరాజు, సోమేశ్, పల్లెపాటి బాలయ్య, పల్లెపాటి స్వామి, గుల్లని సాయిలు, కోట ఉపేందర్, కోట ఎల్లయ్య, రాచకొండ లింగం, పండుగ పురుషోత్తం, పండుగ సత్తయ్య, రాచకొండ పవన్, బిఆర్ఎస్ నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ సాధన రధ యాత్ర వాల్ పోస్టర్ ఆవిష్కరణ




**సూర్యాపేట టౌన్, జూలై 12(తీన్మార్ న్యూస్):**

ఈ నెల 18 న సూర్యాపేట లో జరిగే టి ఏస్ సి పి ఏస్ఈయు పాత పెన్షన్ సాధన సంకల్ప రథ యాత్ర వాల్ పోస్టర్ లను బుధవారం రోజున పి ఆర్ టి యు కార్యాలయంలో తమ సంపూర్ణ మద్దతు తెలియచేస్తూ వాల్ పోస్టర్ ను పిఆర్టియుటిఏస్ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి సి.హెచ్ రామలింగ రెడ్డి, గౌరవ అధ్యక్షుడు బొల్లికొండ కోటయ్య లు ఆవిష్కరించి మాట్లాడుతూ 18 న జరిగే సంకల్పరథయాత్ర లో జిల్లా లోని పి ఆర్ టి యు టి ఏస్ ఉద్యోగులు అధిక సంఖ్య లో పాల్గొని విజయవంతం చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో టి ఏస్ సి పి ఏస్ ఈ యు జిల్లా అధ్యక్షుడు లక్కపాక ప్రవీణ్ కుమార్, పి ఆర్ టి యు టి ఏస్ నాయకులు కట్కూరి రవీందర్ రెడ్డి, అల్లాడి సత్యనారాయణ, డి.ఎల్లయ్య, వినోద్ వర్మ, బొడ్డు భాస్కర్, నెమ్మని కోటేశ్వరరావు, ఉప్పు నాగయ్య, సీపీస్ జిల్లా కోశాధికారి గుయ్యని ప్రసాద్, జిల్లా కార్యదర్శులు నారాయణ సతీశ్ కుమార్, యూ పల్లి వీరారెడ్డి, సంయుక్త కార్యదర్శి సురభి శేఖర్, ఆత్మకూర్ (ఏస్ )మండల సిపిఎస్ అధ్యక్షుడు గుణగంటి సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

## అభినవ్ భాస్కర్ దాస్యంకు డాక్టరేట్ ప్రకటించిన కేయు పరీక్షల నియంత్రణాధికారి



**హన్మకొండ కేయు, జులై 12 (తీన్మార్ న్యూస్):**

కాకతీయ విశ్వవిద్యాలయ కామర్స్ అండ్ బిజినెస్ మనజ్మెంట్ పరిశోధకుడు అభినవ్ భాస్కర్ దాస్యంకు విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి మల్లారెడ్డి బుధవారం డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ అభినవ్ భాస్కర్ దాస్యం ప్రమోషన్ అఫ్ టూరిజం ఇన్ తెలంగాణా స్టేట్ ఎ స్టడీ అఫ్ సెలెక్ట్ టూరిజం ప్లేసెస్ అనే అంశం పై డాక్టర్ అభినవ్ భాస్కర్ దాస్యం ఆచార్య %ఎష్ట్ర% రాజేశం పర్యవేక్షణలో పూర్తి చేసారు. వడ్డేపల్లి, హనంకొండకు చెందిన డాక్టర్ అభినవ్ భాస్కర్ దాస్యం ప్రస్తుతం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 60 వ డివిజన్ కార్పొరేటర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ అభినవ్ భాస్కర్ దాస్యం ను అబినందించారు.

## ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి



**హన్మకొండ, జులై 12 (తీన్మార్ న్యూస్):**

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, ప్రవేటు విద్యాసంస్థలలో ఫీజులను నియంత్రించాలని బుధవారం వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో ఇచ్చిన బంద్ లో భాగంగా ఖమ్మం జిల్లాలో బంద్ నిర్వహించాలని వెళ్లిన విద్యార్థి ,యువజన సంఘాల నాయకులపై ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యజమాన్యం గుండాలతో దాడి చేయించడానికి తీవ్రంగా ఖండించాలని డివైఎఫ్ఐ హానుమకొండ జిల్లా కార్యదర్శి దొగ్గేల తిరుపతి కోరారు. ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా ఫీజులను వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను దోచుకుంటూ, విద్యను వ్యాపారం మనం చేస్తూ, పేద మనిద్దరికీ విద్యార్థులకు విద్యను అందుబాటులో లేకుండా చేస్తూ, విద్యా పేరుతో వ్యాపారం నిర్వహిస్తూ, ఇష్టానుసారంగా వివరిస్తున్న ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యంపై, ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, దాని గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. హనుమకొండ జిల్లాలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వ్యవహారం అలానే ఉందని, ప్రభుత్వం అధికారులు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ పై కనీసం తనిఖీలు నిర్వహించబడును వాళ్ల మీద చర్యలు చేపట్టకపోవడం వల్లే రెచ్చిపోతున్నారని ఇప్పటికైనా స్పందించి ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించాలని డిమాండ్ చేశారు.

## విద్యార్థులకు అన్యాయం చేస్తున్నది రాష్ట్ర ప్రభుత్వం

- విద్యార్థులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తాము
- ఏబీఎస్ఎఫ్ బంద్ విజయవంతం

**హన్మకొండ, జులై 12 (తీన్మార్ న్యూస్):**

విద్యారంగ సమస్యల పరిష్కరించాలని ఏబీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం రోజున రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ కు పిలుపునిచ్చారు హన్మకొండలో ఏబీఎస్ ఏఫ్ ఆధ్వర్యంలో విద్యా సంస్థలను బంద్ చేయించడం జరిగింది. అనంతరం ఏబీఎస్ఏఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరించడం జరుగుతుందని తెలంగాణ ఏర్పాటు అయిన దగ్గర నుంచి కూడా సీఎం కేసీఆర్ విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారంటూ ఆరోపించారు. తెలంగాణ బడ్జెట్ లో విద్యకు నిధులు కేటాయించకుండా విద్యార్థుల పట్ల తెలంగాణ ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందంటూ ఆరోపించారు. ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయకుండా ప్రైవేట్ విద్యాసంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం కొమ్ముకాస్తుందని అన్నారు ప్రైవేట్ యాజమాన్యాలు ఇష్టె రాజ్యాంగ ఫీజుల దోపిడీ చేస్తున్న కానీ విద్యాశాఖ అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించకపోవడం విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యారంగా సమస్యలు పరిష్కారం చేయకుంటే రాబోయే రోజుల్లో విద్యార్థుల సత్తా ఏంటో తెలియజేస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీఎస్ఏఫ్ నాయకులు మచ్చ పవన్ కళ్యాణ్ మధు గౌడ్ కిరణ్ సాయి సురేష్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




## గౌడ ఐక్య సాధన సమితి జిల్లా మీడియా కన్వీనర్‌గా సాగర్



**ఆలేరు, జూలై 12(తీన్మార్ న్యూస్):**

గౌడ ఐక్య సాధన సమితి జిల్లా మీడియా కన్వీనర్ గా ఆలేరు మండలం కొలనుపాక గ్రామానికి చెందిన దూడల సాగర్ ను నియమిస్తూ గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణ గౌడ్ ఉత్తర్వులు జారీ చేయగా బుధవారం హైదరాబాదులోని గోల్కొండ కోటలో గీతా కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ సాగర్ కు నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలోబీసీ కమిషన్ సభ్యులు కిషోర్ గౌడ్, బాలగోని బాలరాజ్ గౌడ్, పల్లె లక్ష్మణ్ గౌడ్, పొన్నం నారాయణ గౌడ్, బింగి ఇందిరమ్మ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గొల్లూరి అంజన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఇంజ మహేష్ మాదిగ



**రాజాపేట, జూలై 12(తీన్మార్ న్యూస్):**

దళితుల ముద్దుబిడ్డ రాజపేట మండలంలో దళిత కుటుంబంలో పుట్టి మీర్పేట్ కార్పొరేటర్ గా ఎదిగి ప్రజలు ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ అందరి క్షేమం కోరే గొల్లూరి అంజన్న జన్మదిన వేడుకలు, హైదరాబాదులో మీర్పేట్ వారి ఆఫీసులో గొల్లూరి అంజన్న కు ఎంఈఎఫ్ రాజాపేట మండల కన్వీనర్ ఇంజ మహేష్ మాదిగ జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శ్రీ యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, రాజపేట మండలం బిఆర్ఎస్ వైస్ ప్రెసిడెంట్ కరాటే బాలు, బిసి సంఘం మండల నాయకులు ఎంఈఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు, మంచాల లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## గుండ్లగూడెం గ్రామంలో వాటర్ క్యాన్ల పంపిణీ

**- బీర్ల అయిలయ్య**



**ఆలేరు, జూలై 12(తీన్మార్ న్యూస్):**

యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు మండలం, గుండ్లగూడెం గ్రామంలో బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య గ్రామస్తులకు వాటర్ క్యాన్లను పంపిణీ చేశారు. ముందుగా బీర్ల ఐలయ్యకు గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గం లోని ప్రతి పేదవాడిని ఆదుకోవడమే బీర్ల ఫౌండేషన్ లక్ష్యమని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ఆలేరు ప్రజలందరూ ఆశీర్వదించి, ఎమ్మెల్యేగా గెలిపిస్తే, ఆలేరు ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉంటన్నని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు దూసరి ఆంజనేయులు గౌడ్, మాజీ గ్రామ సర్పంచ్ దూసరి విజయ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైదం రాములు, భీమా గాని కిషన్ గౌడ్, ఈసరపు యాదగిరి గౌడ్, తేజావద్, మైబూబ్ చెక్కిళ్ల ప్రశాంత్, కోలా లింగం గౌడ్, మిట్ట చంద్రశేఖర్, కల్లూరి రాజు, గోపగోని సతీష్, లక్కాకుల పెంటయ్య, ఎసిరెడ్డి మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శం...అభివృద్ధికి మారు పేరు..

- ప్రేమకు ప్రతిరూపం ప్రమీల
- అమ్మనాబోలే సర్పంచ్ గా పలు అభివృద్ధి కార్యక్రమాలు
- ఎనిమిదవ వర్ధంతి సందర్భంగా పలువురు ప్రముఖుల నివాళులు



**మోటకొండూరు, జూలై 12(తీన్మార్ న్యూస్):**

మండలంలోని అమ్మనబోలే లో ఆ గ్రామ మాజీ సర్పంచ్, దివంగత బబ్బూరి ప్రమీల 8 వ వర్ధంతి సందర్భంగా కల్లు గీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవి కుమార్ గౌడ్, షిప్ అండ్ గోట్ ఫెడరేషన్ చైర్మన్ దూడిమెట్ల బాలరాజు యాదవ్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ నాయిని రామచంద్రా రెడ్డి, మాజీ సర్పంచ్ ఏనుగుల ఐలయ్య, సర్పంచ్ సిరిపురం నర్మదా, ఎంపీటీసీ పోలేపల్లి జ్యోతి లక్ష్మి స్వామి, గౌడ సంఘం అధ్యక్షుడు కోల కృష్ణ, కుటుంబ సభ్యులు బబ్బూరి రమేష్, కృష్ణ, తెలంగాణ రీజినల్ కో ఆర్డినేటర్ బబ్బూరి అశోక్, గ్రామ పెద్దలు, గౌడ, యాదవ సంఘం నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.

# జగన్ మూర్ఖానికి మూల్యం చెల్లించుకున్న ఎపి

- అమరావతిని దెబ్బతీయడంతో ఆగిన అభివృద్ధి
- పోలవరం ఆలస్యం కావడంతో వెనక్కి పోయిన పురోగతి
- రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా రాజకీయ అడుగులు
- మీడియాతో చిట్‌చాట్‌లో చంద్రబాబు ఆవేదన

**అమరావతి,జూలై12(తీన్మార్ న్యూస్) :**

సీఎం జగన్ ఒక మూర్ఖుడని.. రాజధాని అమరావతిని చంపేశారని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు మండిపడ్డారు. అమరావతి ఉండి ఉంటే చాలా అద్భుతమైన నగరంగా ఉండేదన్నారు. హైదరాబాద్‌ను ఆనాడు అభివృద్ధి చేసానని.. ఈ రోజు అది మహనగరంగా మారిందని చెప్పుకొచ్చారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం జగన్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పోలవరం పూర్తి అయితే దక్షిణ భారత దేశంలో నెంబర్ వన్ అయ్యేదన్నారు. సంపద సృష్టించే అమరావతిని జగన్ చంపేశారు .. ఒకరి మూర్ఖత్వానికి-పిచ్చితనానికి రాష్ట్రం బలికావాలా? అని ప్రశ్నించారు.అమరావతిని రాజధానిగా ప్రకటించకముందు అక్కడ భూమి ధరెంత? రాజధానిగా కొనసాగి ఉంటే ఎంత ఉండేదో ఎవరైనా బేరీజు వేశారా? అని చంద్రబాబు ప్రశ్నించారు. జీవనాడి పోలవరాన్ని ముంచేస్తే, ప్రజల్లో చైతన్యం ఏమైందని ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణా-గోదావరితో రెండు రాష్ట్రాల్లో ప్రతి ఎకరాకు నీళ్లివ్వొచ్చు ? భూ కబ్జాలు, సెటిల్ మెంట్లతో వేలకోట్లు దోచేశారు. రైతులు కోలుకోలేని దుస్థితిలో ఉన్నారు.. తెలంగాణలో రైతు ఆత్మహత్యలు తగ్గితే ఏపీలో పెరుగుతున్నాయి. కౌలు రైతులు పూర్తిగా నాశనమయ్యారని ఆరోపించారు. జగన్ మూర్ఖత్వానికి ఒక జాతి మొత్తం బలి అవ్వాలా అని ప్రశ్నించారు. జగన్ లాంటి వాడిని తన జీవితంలో ఎప్పుడు చూడలేదన్నారు. భూముల సెటిల్‌మెంట్లు చేసి వేల కోట్లు సంపాదించారని ఆరోపించారు. ఋషికొండను కొట్టేసి బోడిగుండు చేశారన్నారు. రైతుల ఆత్మహత్యల్లో ఏపీ నెంబర్ 2లో ఉందన్నారు. కౌలు రైతులు పూర్తిగా నాశనము అయ్యారని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పవర్ సెక్టార్‌లో రిఫార్మ్స్ తీసుకువచ్చి విజయం సాధించా మన్నారు. భవిష్యత్‌లో ఫ్యూయల్, ఎనర్జీ సెక్టార్స్‌పై ప్రజల నుంచి తిరుగుబాటు వస్తుందన్నారు. సోలార్, విండ్, ఎనర్జీ సెక్టార్స్‌కు మంచి భవిష్యత్తు ఉంటుందని చంద్రబాబు పేర్కొన్నారు. ఎలక్షన్ మేనిఫెస్టోలో ఇచ్చిన సూపర్ సిక్స్ అన్ని వర్గాలను ఆకటుకుంటోందని అన్నారు. స్త్రీ శక్తి , యువత దేశ వ్యాప్తంగా కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. భారత్ మినహా ప్రపంచ వ్యాప్తంగా యువత జనాభా తగ్గిపోతోం దన్నారు. భారత్‌లో యువత జనాభా 2040 వరకు ఇబ్బంది లేదన్నారు. తల్లికి వందనం, ఆడబిడ్డ నిధి, మహిళకు ఉచిత ప్రయాణం, ఉచిత గ్యాస్ మహిళల్లో ఆత్మగౌరవం నిలిపేందుకే ఈ పథకలు అని చెప్పుకొచ్చారు. తెలంగాణ సీఎం కేసీఆర్ కూడా తెలంగాణలో ఎకరా అమ్మితే.. ఆంధ్రాలో 100 ఎకరాలు కొనవచ్చు అని చెబుతున్నారని బాబు తెలిపారు. నేను ఆ రోజు టెక్నాలజీ అంటే నన్ను అందరూ ఎగతాళి చేశారు. ఈ రోజు అదే టెక్నాలజీ అందరికీ ఉపయోగ పడుతుందని అన్నారు. యువత శక్తిని ఉపయోగించి వారిని ముందుకు నడిపిస్తాం. కియా మోటార్స్ కేవలం క్రిడిబిలిటి వల్లనే వచ్చిందని.. ఐదేళ్లలో జగన్ ఒక బిల్డింగ్ కూడా కట్టలేదని విమర్శించారు. దేశంలో ఎక్కడా లేని వనరులు ఏపీలోనే ఉన్నాయన్నారు. పట్టిసీమ కడితే ఆనాడు ఎగతాళి చేశారని... మరి ఈ రోజు పట్టిసీమ లేకపోతే ఈ ప్రభుత్వం ఏం చేసేదని ప్రశ్నించారు. పోలవరాన్ని నేడు జగన్ ముంచేశారని విమర్శించారు. ప్రజలు ఇంకా చైతన్య వంతులు కావాలని పిలుపునిచ్చారు. యువతకు 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని... అప్పటి వరకు వారికి నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు. టిడిపి,జనసేనతో కలిసి బిజెపిపోటీ చేస్తుందని కేంద్ర మంత్రి చేసిన వ్యాఖ్యలపైనా చంద్రబాబు స్పందించారు. ఎవరెవరో మాట్లాడిన వాటిపై స్పందించి చులకన కాదల్చుకోలేదు. దగాపడ్డ ఏపీ రాష్ట్ర ప్రయోజనాలే ఇప్పుడు నాకు ముఖ్యం. ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే నా లక్ష్యం. పెద్ద బాధ్యత నాపై ఉన్నప్పుడు పెద్ద ఆలోచనలూ అవసరం. పోరాడితే కేంద్రం దిగొస్తుందనడానికి జల్లికట్టు ఘటనే ఉదాహరణ. ఓట్ల అవకతవకలపై ఢిల్లీని కూడా వదిలిపెట్టబోం అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. పొత్తుల గురించి అందరూ మాట్లాడుతున్నారని.. తీసుకునే ప్రతి నిర్ణయం రాష్ట్ర ప్రయోజనాలను కాపాడు కునే విధంగా ఉంటుందని ప్రకటించారు. అన్ని ఆలోచించి రాష్ట్రానికి మంచి జరిగే నిర్ణయం తీసుకుంటానని స్పష్టం చేసారు. మినీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన సూపర్ 6 హామీలు అన్ని వర్గాలను ఆకట్టుకునే విధంగా చేశామని.. ఇండియా జనాభాలో యువత ఎక్కువ.. రానున్న రోజుల్లో మిగతా దేశాల కంటే ఇండియా యువ భారత్ గా ఉంటుందన్నారు. చైనా అప్పట్లో తీసుకున్న విధానం వల్ల ఇప్పుడు సంపద ఉన్నా జనాభా పరంగా చైనా ఇబ్బంది పడుతోంది .. మనం కూడా జనాభా విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పిల్లల్ని బాగా చదివిస్తే వారు ప్రపంచానికి ఆస్తి అవుతారన్నారు. అందుకోసమే మేం తల్లికి వందనం కార్యక్రమం తీసుకు వచ్చాం తల్లికి, పిల్లలకు మధ్య అనుబంధాన్ని పెంచడానికి ఉపయోగ పడుతుందన్నారు. పూర్ టు రిచ్ అర్థం చేసుకోవడ కష్టమే..కానీ కష్టపడితే అద్భుత ఫలితాలు సాధ్యమని అన్నారు. మినీ మేనిఫెస్టోలో పెట్టిన పూర్ టు రిచ్ విధానం వినూత్నమైందని..ప్రజలు, ప్రభుత్వం, ప్రైవేటు భాగస్వామ్యమే పీ4 విధానం అని వివరించారు. పేదలకు ఇప్పుడు రోజుకు రూ.150 మాత్రమే వస్తోందని.. సంపద సృష్టి ద్వారా పేదరికం పోగొట్టాల్సి ఉందన్నారు. పూర్ టు రిచ్ అర్థం చేసుకోవడం కొంచెం కష్టం కానీ.. కష్టమైన ఆచరణలో అద్భుత ఫలితం ఇస్తుంది ఇస్తుందన్నారు. మహిళలకు ఇప్పటివరకు 4 పథకాలే ప్రకటించాం..మహిళలకు వీలైనన్ని ఎక్కువ పథకాలకోసం ఆలోచిస్తున్నామన్నారు. మహిళల భాగస్వామ్యం తో కుటుంబం .. సమాజం బాగుపడేలా చూస్తామన్నారు. కట్టెల పొయ్యిపై మా అమ్మ పడిన కష్టాలు ఎన్నో చూశా.. మా అమ్మ కష్టాలు చూసే ఆనాడు దీపం పథకాన్ని తీసుకొచ్చామన్నారు.పెరిగిన ధరలతో మళ్లీ కట్టెల పొయ్యికి పరిమితమయ్యేలా ఉన్నారు అందుకే ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తామన్నారు. మహిళా శక్తి అనేది ఎప్పుడూ నిర్లక్ష్యానికి గురవుతూ వస్తోందని.. అమెరికాకు ఇప్పటివరకూ మహిళా అధ్యక్షురాలు కాలేదన్నారు. మినీ మేనిఫెస్టో మహాశక్తి పేరిట మహిళలకు ప్రాధాన్యమిచ్చామన్నారు.

# రైతు బజార్లలో సబ్సిడీ టమాట

- మంత్రి కాకాణి వెల్లడి

**విజయవాడ,జూలై12(తీన్మార్ న్యూస్) :**

టమాటా ధరలు కొండెక్కిన నేపథ్యంలో ప్రభుత్వం సబ్సీడీ రూపంలో ప్రజలకు టమాటాను అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనిపై మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. సబ్సీడీ టమాటా అమ్మకాలు పరిశీలించామని తెలిపారు. దేశ వ్యాప్తంగా టమాటా పంట తగ్గిపోవడమే ఈ ధరలకు కారణమని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో మొత్తం 103 రైతు బజార్లలో సబ్సీడీ టమాటా ఇస్తున్నామన్నారు. 65 నుంచి 70 టన్నులు ఒకరోజుకు ఒక రైతు బజార్లో అందిస్తున్నామని తెలిపారు. టమాటా నేలపాలైనా, కొండెక్కినా.. రైతులను వినియోగదారులను ఆదుకుంటామని స్పష్టం చేశారు. టీడీపీ ఎన్ని టన్నులు ఇస్తోంది... ఎన్ని రైతు బజార్లలో ఇచ్చారో చెప్పాలని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు.

# యూనివర్సిటీలో నూతన హంగులకు శ్రీకారం చుట్టిన వీసి ఆచార్య తాటికొండ రమేష్





**హన్మకొండ కేయు, జులై 12 (తీన్మార్ న్యూస్):**

కాకతీయ విశ్వవిద్యాలయంలో బుధవారం విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ పలు నిర్మాణాలు, ప్రారంభాలు, పునరుద్ధరణ, అప్ గ్రేడింగ్ పనులను ప్రారంభించారు. ఇందులో భాగంగా ఆచార్య రమేష్ విశ్వవిద్యాలయ న్యూ పి.జి హాస్టల్ లో రూ. 2.40 కోట్లతో నూతన డైనింగ్ హాల్ మరియు కిచెన్ కోసం శంకుస్థాపన చేసారు. ఈ డైనింగ్ హాల్ నిర్మాణంతో 600 మంది విద్యార్థులు కామన్ మెస్ కు వెళ్ళకుండా ఇక్కడే భోజనం చేయవచ్చు అని తెలిపారు. విశ్వవిద్యాలయ క్రీడా ప్రాంగణంలో ఉన్న జిమ్ సెంటర్ ను పునరుద్ధరించారు. ఎక్విప్మెంట్ ను పరిశీలించారు. కొత్తగా వచ్చిన వాటిని ప్రారంభించారు. జిమ్ ను విద్యార్థులకు అందుబాటులోనికి తీసుకొనీ వచ్చారు. పరిపాలన భవనం నుంచి దూర విద్య కేంద్రం వరకు రూపాయలు 1.25 కోట్లతో సిమెంట్ రోడ్డును ప్రారంభించారు. అదే విధంగా దూర విద్య కేంద్రంలో మల్టీ మీడియా సెంటర్ ను పునరుద్ధరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి శ్రీనివాస రావు, పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి మల్లారెడ్డి, సోషల్ సైన్సు విభాగ డీన్ ఆచార్య టి మనోహర్, డెవలప్మెంట్ ఆఫీసర్ ఆచార్య ఎన్ వాసుదేవ రెడ్డి, కాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బి సురేష్ లాల్, ఆచార్య ఆర్ మల్లికార్జున రెడ్డి, వసతి గృహ సంచాలకులు ఆచార్య వై వెంకయ్య, ఆచార్య టీ. సవిత జ్యోత్స్న, సి.డి.సి డీన్ ఆచార్య వి రామచంద్రం, అకాడమిక్ ఆడిట్ డీన్ ఆచార్య షమితా, మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎం సదానందం, అడ్జెంక్ట్ ఆచార్యులు ఆచార్య పి కృష్ణమాచారి, ఫైనాన్సు ఆఫీసర్ తోట రాజయ్య, ఆడిట్ ఆఫీసర్ కిష్టయ్య, యూనివర్సిటీ ఇంజనీర్ లు పొన్నాల రామయ్య, భవాని ప్రసాద్, సి.పి.డబ్ల్యు.డి అధికారులు, తెలంగాణా ఎడ్యుకేషనల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇంజనీరింగ్ విభాగ అధికారులు, బిల్డింగ్ డివిజన్ సిబ్బంది, హాస్టల్ సిబ్బంది, స్పోర్ట్స్ బోర్డు సిబ్బంది, దూర విద్య కేంద్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌ను నమ్ముకుంటే 3గంటల కరెంటే

- రేవంత్ వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం
- బిఆర్ఎస్ పిలుపుతో రేవంత్ దిష్టి బొమ్మ దహనం
- ప్రజలు అప్రమత్తం కావాలని మంత్రి పువ్వాడ హెచ్చరిక

**ఖమ్మం,జూలై12(తీన్మార్ న్యూస్) :**

కాంగ్రెస్‌కు నమ్మి ఓటేస్తే ఇక మూడు గంటల కరెంట్ మాత్రమే వస్తుందని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హెచ్చరించారు. ప్రజలు ముఖ్యంగా రైతులు ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ పై టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు మేరకు ఖమ్మం నియోజకవర్గం రఘునాథ్ పాలెం మండలం మంచుకొండ గ్రామంలో మండల పార్టీ అద్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. రేవంత్ దొంగ.. డౌన్ డౌన్ రేవంత్ అంటూ నినాదాలతో హోరెత్తించారు.ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ మాట్లాడుతూ.. ఉచితాలు వద్దంటూ రేవంత్ రెడ్డి పేదలకు అన్యాయం చేయా లని చూస్తున్నారని 3 గంటల కరెంట్ ఇస్తే చాలు అంటున్నాడు.. కాంగ్రెస్ కు ఓటేస్తే ఇక 3గంటల కరెంట్ వస్తుందని, మళ్ళీ పాతరోజులు వస్తాయన్నారు. రేవంత్ రెడ్డి.. అసలు ఏం తెలుసు నీకు రైతుల గురించి, వ్యవసాయం గురించి, కాంగ్రెస్ పార్టీకి పవర్ ఇస్తే రైతులకు పవర్ క్యూట్ అవుతుందని పేర్కొన్నారు. 24 గంటలు విద్యుత్ ఇస్తే రైతులు తమకు అనుకూలమైన సమయంలో నీళ్ళు పెట్టుకుంటారు, సమయానికి అనుగుణంగా వ్యవసాయం చేస్తారని తెలిపారు.ఉచితాలు వద్దు అంటున్న రేవంత్ రెడ్డికి రైతులు, ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.ఒక పక్క బీజేపీ రైతుల మోటర్లుకు మీటర్లు పెట్టాలంటోంది, కాంగ్రెస్ 24గంటల విద్యుత్ వద్దు అంటోంది? ఈ రెండు పార్టీలు ప్రజలను మోసం చేయాలని చూస్తున్నా యని స్పష్టంగా అర్థమవుతుందన్నారు.కాంగ్రెస్ హయాంలోరాత్రి కరెంట్ వల్ల కరెంట్ షాక్ లు, పాము కాట్లతో రైతులు చనిపోయిన ఘటనలు అనేక ఉన్నాయని, నేను స్వయంగా చూశానని, పాము కాటు, తేలు కాటు కు గురై మమత ఆసుపత్రిలో చికిత్సలు పొందిన ఘటనలు చూశానని అన్నారు. రేవంత్ రెడ్డి మాటలతో కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేకి అని మరోసారి రుజువైందన్నారు .కాంగ్రెస్ పార్టీ దళారుల కోసం, బీజేపీ పార్టీ ఆదాని, అంబానీ కోసం పనిచేస్తే కేసీఆర్ గారు రైతుల కోసం పనిచేస్తున్నారని, రైతులు మేల్కొని కాంగ్రెస్, బీజేపీలకు బుద్ధి చెప్పాలన్నారు.మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ రైతులను మోసం చేస్తూ వస్తునే ఉందని, రైతుల పై అనుచిత వ్యాఖ్యలు చేసిన చంద్రబాబుకు పట్టిన గతే కాంగ్రెస్‌కు పడుతుందని హెచ్చరించారు.

# బెంగళూరులో దారుఘ ఘటన

- టెక్ కంపెనీ ఎండి, సిఇవోను హతమార్చిన మాజీ ఉద్యోగి

**బెంగళూరు,జూలై12(తీన్మార్ న్యూస్) :**

బెంగళూరులో దారుణం చోటు చేసుకుంది. ఓ టెక్ కంపెనీ ఎండీ, సీఈవోను మాజీ ఉద్యోగి దారుణంగా హతమార్చాడు. ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అమృతహళ్లిలో ఉన్న పంపా ఎక్స్ టెన్షన్ లో ఉన్న ఏరోనిక్స్ ఇంటర్నెట్ అనే ఐటీ కంపెనీలోకి ప్రవేశించిన మాజీ ఉద్యోగి ఫెలిక్స్ . సంస్థ ఎండీ ఫణీంద్ర సుబ్రహ్మణ్య, సీఈవో విను కుమార్ పై కత్తితో దాడి చేశాడు. అనంతరం అక్కడి నుంచి పరారయ్యాడు. రక్తపు మడుగుల్లో కొట్టుమిట్టాడుతున్న ఫణీంద్ర, విను కుమార్ లను ఉద్యోగులు హుటాహుటిన ఆసుపత్రికి తరలిస్తుండగా.. మార్గం మధ్యలో ఇద్దరూ ప్రాణాలు కోల్పోయారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ప్రస్తుతం నిందితుడు పరారీలో ఉన్నట్లు చెప్పారు. ఫెలిక్స్ కూడా ప్రస్తుతం అటువంటి కంపెనీనే నిర్వహిస్తున్నాడని.. అతని బిజినెస్ కు ఫణీంద్ర, విను కుమార్ లు అడ్డుగా ఉండటంతో వారిని హతమార్చినట్లు డీసీపీ లక్ష్మీప్రసాద్ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు చెప్పారు.

## వానలు పడాలే.. ధరణి మురవాలే

దండిగా వానలు పడాలే
ధరణి మురవాలే
వానలు పడాలే
వాగు వంకలు నిండాలే!!

పచ్చని పైరు పంటలు పండాలే
చెరువులు నిండాలే
చేపలు దండిగా ఉండాలే
బావులు నిండాలే
బాగా పంటలు పండాలే!!

కర్షకుని కష్టాలు తీరాలే
కర్షకుడు కడుపు నిండా తినాలే
ధరణిలో దండిగా పంటలు పండాలే
అవనిలో అందరూ మురవాలే!!

పల్లెలు పచ్చగా ఉండాలే
పశువుల గాసం దొరకాలే
బాగా వానలు పడాలే
బంగారు పంటలు పండాలి
వానతో వ్యవసాయం ముందుకు సాగాలి
ధరణిలో జనమంతా సంతోషంగా
ఉండాలే !!



దేవులపల్లి రమేశ్
నంగునూర్, సిద్దిపేట జిల్లా
9963701294

# కేరళ ప్రొఫెసర్ చేయినరికిన కేసు

**ఆరుగురిని దోషులగా తేల్చిన ఎన్ఐఎ కోర్టు**

**తిరువనంతపురం,జూలై12(తీన్మార్ న్యూస్) :**

కేరళ ప్రొఫెసర్ టీజే జోషెఫ్ చేయి నరికిన కేసులో.. నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ స్పెషల్ కోర్టు నిందితుల్లో ఆరుగురిని దోషులుగా తేల్చింది. మరో ఐదుగురిని సరైన సాక్ష్యాధారాలు లేని కారణంగా నిర్దోషులుగా విడిచిపెట్టింది. దోషులుగా నిర్ధారణ అయిన ఆరుగురికి త్వరలో శిక్షలు ఖరారు చేయనున్నట్లు కోర్టు తెలిపింది. కేరళ రాష్ట్రం తొడుపుజలోని న్యూమాన్ కాలేజీలో టీజే జోషెఫ్ ప్రొఫెసర్‌గా పనిచేసేవారు. కాలేజీ ఇంటర్నల్ పరీక్షల కోసం జోషెఫ్ తయారు చేసిన ఓ ప్రశ్నపత్రం మహ్మద్ ప్రవక్తను కించపర్చేదిగా ఉందంటూ 'పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా ' పేరుతో ఓ గ్యాంగ్ ఆయన కుడిచేతిని నరికేసింది. 2010 జూలై 4న అంటే 13 ఏళ్ల క్రితం ఈ ఘటన చోటుచేసుకుంది. ఘటనపై ముందుగా కేరళ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# రింకూ సింగ్‌ను తలపించిన యువ క్రికెటర్

రింకూ సింగ్.. 2023 ఐపీఎల్ సీజన్ చూసిన వారెవరికీ ఈ పేరును ప్రత్యేకంగా పరిచయం చేయక్కర్లేదు. ఐపీఎల్ 16 సీజన్ మొత్తంలో ఈ ఆటగాడు హైలెట్‌గా నిలిచాడు. కోల్‌కతా నైట్‌రైడర్స్ తరఫున వికెట్ కీపర్‌గా ఆడిన ఈ యువ ప్లేయర్ గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆఖరి ఓవర్‌లో ఐదు బంతుల్లో ఐదు సిక్సర్లు బాదాడు. ఆ దెబ్బకు ఓడిపోతుందనుకున్న కోల్‌కతా నైట్‌రైడర్స్ అనూహ్య విజయం సాధించింది. ఆ ఒక్క మ్యాచ్‌తో రింకూ సింగ్ హీరో అయిపోయాడు. అయితే మళ్లీ అంతటి గొప్ప ఇన్నింగ్స్‌ను తలపించే బాటింగ్ చేసి వావ్ అనిపిస్తున్నాడు మరొక యువ ప్లేయర్. ప్రస్తుతం తమిళనాడు ప్రీమియర్ లీగ్/టీఎన్‌పీఎల్ 2023 చాలా రసవత్తరంగా సాగుతోంది. ఈ లీగ్‌లో భాగంగా సోమవారం నెల్లయ్ రాయల్ కింగ్స్, దిండిగుల్ డ్రాగన్స్ మధ్య ఓ మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన దిండిగల్ డ్రాగన్స్ టీమ్ నిర్ణీత ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 185 పరుగులు సాధించింది. 186 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన నెల్లయ్ కింగ్స్ ఆటగాళ్లు రితిక్ ఈశ్వరన్, అజితేష్ గురుస్వామి ప్రత్యర్థి బౌలర్లకు చెమటలు పట్టించారు. వారిద్దరి సాయంతో రాయల్ కింగ్స్ టీమ్ గెలుపు అంచుల వరకు వచ్చింది. చివరకు రెండు ఓవర్లలో అంటే 12 బంతుల్లో 37 రన్స్ చేయాల్సి వచ్చింది. అది ఒక పెద్ద ఛాలెంజ్‌గా నిలిచినా రితిక్, అజితేష్ అధైర్య పడలేదు. ఎలాగైనా సక్సెస్ సాధించాలనే పట్టుదలతో రితిక్ ఈశ్వరన్ తనలోని విధ్వంసకర బ్యాటర్‌ను బయటికి తీశాడు. ఈ యంగ్ క్రికెటర్ 19వ ఓవర్‌లో 4 సిక్సర్లు దంచాడు. మరోవైపు అజితేష్ ఓ సిక్సర్ కొట్టాడు. అదే ఓవర్ లో ఒక నోబాల్, సింగిల్ రన్ వచ్చింది. దాంతో 19 ఓవర్‌లో మొత్తంగా 33 పరుగులు వచ్చాయి. ఇక గెలుపు ఖాయం



అనుకుంటున్న సమయంలో మరో సిక్సర్ కొట్టి రాయల్ కింగ్స్‌ను గెలిపించాడు రితిక్ ఈశ్వరన్.రింకూ సింగ్.. 2023 ఐపీఎల్ సీజన్ చూసిన వారెవరికీ ఈ పేరును ప్రత్యేకంగా పరిచయం చేయక్కర్లేదు. ఐపీఎల్ 16 సీజన్ మొత్తంలో ఈ ఆటగాడు హైలెట్‌గా నిలిచాడు.

కోల్‌కతా నైట్‌రైడర్స్ తరఫున వికెట్ కీపర్‌గా ఆడిన ఈ యువ ప్లేయర్ గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆఖరి ఓవర్‌లో ఐదు బంతుల్లో ఐదు సిక్సర్లు బాదాడు. ఆ దెబ్బకు ఓడిపోతుంద నుకున్న కోల్‌కతా నైట్‌రైడర్స్ అనూహ్య విజయం సాధించింది. ఆ ఒక్క మ్యాచ్‌తో రింకూ సింగ్ హీరో అయిపోయాడు. అయితే మళ్లీ అంతటి గొప్ప ఇన్నింగ్స్‌ను తలపించే బాటింగ్ చేసి వావ్ అనిపిస్తున్నాడు మరొక యువ ప్లేయర్. ప్రస్తుతం తమిళనాడు ప్రీమియర్ లీగ్/టీఎన్‌పీఎల్ 2023 చాలా రసవత్తరంగా సాగుతోంది. ఈ లీగ్‌లో భాగంగా సోమవారం నెల్లయ్ రాయల్ కింగ్స్, దిండిగుల్ డ్రాగన్స్ మధ్య ఓ మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన దిండిగల్ డ్రాగన్స్ టీమ్ నిర్ణీత ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 185 పరుగులు సాధించింది. 186 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన నెల్లయ్ కింగ్స్ ఆటగాళ్లు రితిక్ ఈశ్వరన్, అజితేష్ గురుస్వామి ప్రత్యర్థి బౌలర్లకు చెమటలు పట్టించారు. వారిద్దరి సాయంతో రాయల్ కింగ్స్ టీమ్ గెలుపు అంచుల వరకు వచ్చింది. చివరకు రెండు ఓవర్లలో అంటే 12 బంతుల్లో 37 రన్స్ చేయాల్సి వచ్చింది. అది ఒక పెద్ద ఛాలెంజ్‌గా నిలిచినా రితిక్, అజితేష్ అధైర్య పడలేదు. ఎలాగైనా సక్సెస్ సాధించాలనే పట్టుదలతో రితిక్ ఈశ్వరన్ తనలోని విధ్వంసకర బ్యాటర్‌ను బయటికి తీశాడు. ఈ యంగ్ క్రికెటర్ 19వ ఓవర్‌లో 4 సిక్సర్లు దంచాడు. మరోవైపు అజితేష్ ఓ సిక్సర్ కొట్టాడు. అదే ఓవర్ లో ఒక నోబాల్, సింగిల్ రన్ వచ్చింది. దాంతో 19 ఓవర్‌లో మొత్తంగా 33 పరుగులు వచ్చాయి. ఇక గెలుపు ఖాయం అనుకుంటున్న సమయంలో మరో సిక్సర్ కొట్టి రాయల్ కింగ్స్‌ను గెలిపించాడు రితిక్ ఈశ్వరన్.

## లక్నో జట్టులో భారీ మార్పు..




గుజరాత్ టైటాన్స్ తో పాటుగానే అటు ఐపిఎల్ లోకి ఎంట్రీ ఇచ్చిన లక్నో జట్టు ఎందుకో గుజరాత్ హవా నడిపించినట్లుగా మాత్రం తన హవా నడిపించలేకపోతుంది. ఎందుకంటే ఇక మొదటి సీజన్లో పరవాలేదు అని అనిపించినప్పటికీ..ఐపీఎల్ 16వ సీజన్లో మాత్రం లక్నో కాస్త పేలవ ప్రదర్శన చేసింది అని చెప్పాలి. ఇక మధ్యలో కెప్టెన్ కే ఎల్ రాహుల్ గాయం కారణంగా దూరం కావడంతో ఇక జట్టుకు కెప్టెన్సీ మార్చాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఈ క్రమంలోనే గుజరాత్ ఇప్పటికే మొదటి సీజన్లోనే టైటిల్ గెలవాలని కలను నెరవేర్చుకుంది. కానీ లక్నోకి మాత్రం ఆ కల నెరవేరడం లేదు అని చెప్పాలి. ఈ క్రమంలోనే 2024 ఐపీఎల్ సీజన్లో ఇక టైటిల్ గెలవడమే లక్ష్యంగా బరిలోకి దిగేందుకు సిద్ధమవుతుంది లక్నో జట్టు. ఈ క్రమంలోనే జట్టులోని ఆటగాళ్లలో మాత్రమే కాదు కోచింగ్ విభాగంలో కూడా అనూహ్యమైన మార్పులు చేయాలని.. ఇక జట్టు మేనేజ్మెంట్ భావిస్తుంది అన్నది తెలుస్తుంది. ఈ క్రమంలోనే లక్నో జట్టుకు ప్రధాన కోచ్గా ఉన్న అండీ ఫ్లవర్ పదవీకాలం ఈ ఏడాదితో ముగియనుండడంతో అతని స్థానంలో ఆస్ట్రేలియాకు చెందిన జస్టిస్ లాంగర్ ను కొత్త కోచ్ గా నియమిస్తారని ప్రస్తుతం టాక్ వినిపిస్తుంది. ఈ విషయంపై ఇప్పటికే లక్నో దయచేసి ఇక లాంగర్ తో చర్చలు కూడా జరిపారట. అయితే 2021లో ఆస్ట్రేలియాకు టి20 జట్టు కోచ్ గా ఉండి జట్టులో అనూహ్యమైన మార్పులకు కారణమయ్యారు. టి20 ప్రపంచ కప్ లో ఆస్ట్రేలియాను ఛాంపియన్గా నిలబెట్టడంతో సక్సెస్ అయ్యాడు. ఇక బిగ్ బాష్ లీగ్ లో కూడా జస్టిన్ లాంగర్ కోచింగ్ లో పెర్త్ స్కార్చర్స్ నాలుగు సంవత్సరాలలో మూడు సార్లు ఛాంపియన్గా నిలిచింది. ఇలాంటి ణాంకాలు చూసిన తర్వాతే అతన్ని కోచ్ గా నియమించుకోవాలని లక్నో ఫ్రాంచైజీ భావిస్తుందట.

## ఐపీఎల్ హీరోకి గోల్డెన్ చాన్స్?

ప్రస్తుతం టీమిండియా వెస్టిండీస్ పర్యటనలో ఉంది అన్న విషయం తెలిసిందే. ఈ పర్యటనలో భాగంగా మూడు ఫార్మాట్ లలో కూడా సిరీస్ లో ఆడబోతుంది టీమిండియా. అయితే ఇక మొదట టెస్ట్ సిరీస్ తో ఈ పర్యటనను ప్రారంభించబోతుంది అని చెప్పాలి. కాగా రేపటి నుంచి వెస్టిండీస్, టీమ్ ఇండియా మధ్య మొదటి టెస్ట్ మ్యాచ్ ప్రారంభం కాబోతుంది అని చెప్పాలి. ఈ క్రమంలోనే భారత తుది జట్టులో ఎవరికి చోటు దక్కుతుంది అన్నది హాట్ టాపిక్ గా మారిపోయింది.అయితే మొన్నటికి మొన్న ముగిసిన ఐపిఎల్ లో మంచి ప్రదర్శన చేసిన ఎంతో మంది యంగ్ ప్లేయర్లకు అటు భారత జట్టులో చోటు దక్కింది అన్న విషయం తెలిసిందే. ఇక వెస్టిండీస్ తో సిరీస్ కోసం ఎంపిక చేసిన 15 మంది సభ్యులలో ఎంతోమంది యంగ్ క్రికెటర్ కి కూడా ఛాన్స్ దొరికింది అని చెప్పాలి. అయితే ఇలా ఇప్పటివరకు చాలామంది క్రికెటర్లు టీమిండియాకు ఎంపికయ్యారు. కానీ తుది జట్టులో మాత్రం ఆడే ఛాన్స్ దక్కించుకోలేదు. కానీ రేపు జరగబోయే టెస్ట్ సిరీస్ కోసం ఐపీఎల్ హీరో టీమ్ ఇండియాలో లక్కీ ఛాన్స్ కొట్టేశాడు అన్నది తెలుస్తుంది. ఐపీఎల్ లో రాజస్థాన్ రాయల్స్ తరఫున ప్రాతినిధ్యం వహించిన యశస్వి జైష్వాల్ ఎంత అద్భుతమైన ప్రదర్శన చేసాడో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఒక రకంగా సెంచరీల మోత మోగించాడు. ఈ క్రమంలోనే ఈ యంగ్ ప్లేయర్ కి మొదటి టెస్ట్ మ్యాచ్ లో చోటు దక్కడం పక్క అని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇలా ఐపిఎల్ లో నిరూపించుకున్న ఈ ప్లేయర్ కి టీమ్ ఇండియాలో తుది జట్టులో చోటు దక్కడం ఖాయం అందరూ అనుకుంటున్నారు.




## రెండో టి20లోనూ అమ్మాయిలు గెలుపు



చిట్టగాంగ్: భారత మహిళల క్రికెట్ జట్టు వరుసగా రెండో టి20లోనూ గెలిచి మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్‌ను కైవసం చేసుకుంది. మంగళవారం జరిగిన రెండో టి20లో హర్మన్‌ప్రీత్ కౌర్ సేన 8పరుగుల తేడాతో బంగ్లాదేశ్ మహిళలపై విజయం సాధించింది. స్వల్ప స్కోర్లు నమోదైన ఈ మ్యాచ్‌లో భారతజట్టు బంగ్లాదేశ్‌ను ఓడించి మూడు టి20ల సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 20తో కైవసం చేసుకుంది. ఆఖరి ఓవర్ వరకూ విజయం దోబూచులాడిన పోరులో షఫాలీ వర్మ సంచలన బౌలింగ్‌తో జట్టును గెలిపించింది. దీప్తి శర్మకు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు లభించింది. టాస్ గెలిచి తొలిగా బ్యాటింగ్‌కు దిగిన భారత్ 20ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 95 పరుగులు మాత్రమే చేసింది. ఓపెనర్ షఫాలీ వర్మ(19) టాప్ స్కోరర్. కెప్టెన్ హర్మన్‌ప్రీత్(0), జెమీమా రోడ్రిగ్స్(8), మంధాన (13), హర్లీన్ డియోల్(6) విఫలమయ్యారు. బంగ్లా బౌలర్లు సుల్తానా ఖాతూన్‌కు మూడు, ఫాతిమాకు రెండు వికెట్లు దక్కాయి. స్వల్ప లక్ష్యఛేదనలో బంగ్లాదేశ్ తడబడింది. భారత స్పిన్నర్ల దెబ్బకు 87 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ నిగార్ సుల్తానా(38) మాత్రమే రెండంకెల స్కోరు చేసింది. భారత బౌలర్లలో దీప్తి శర్మ, షఫాలీ వర్మ చెరో మూడు వికెట్లు పడగొట్టారు. ఆఖరి ఓవర్ వరకూ ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌లో చివరి ఓవర్‌లో బంగ్లా విజయానికి 10 పరుగులు కావాలి. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ షఫాలీ వర్మకు బంతి ఇచ్చింది. ఓ ఓవర్లో బంగ్లా జట్టు 4 వికెట్లు కోల్పోయి ఒక్క పరుగు మాత్రమే చేసింది. తొలి బంతికి రాబియా రనౌట్ కాగా.. రెండో బంతికి నహిద క్యాచ్ ఔటయ్యింది. నాలుగో బాల్‌కు ఫాతిమా రిటర్న్ క్యాచ్ ఇచ్చి పెవిలియన్ బాట పట్టగా.. ఇన్నింగ్స్ చివరి బంతికి మారూఫా స్టంపౌట్‌గా వెనదిరిగింది. దాంతో, భారత జట్టు 8 పరుగులతో సంచలన విజయం సాధించింది.

## అతని అవసరం ఇంకా జట్టుకుంది..



ప్రస్తుతం టీమిండియా వెస్టిండీస్ పర్యటనలో ఉంది అన్న విషయం తెలిసిందే. వెస్టిండీస్ పర్యటనలో భాగంగా మూడు ఫార్మాట్లలో కూడా సిరీస్ ఆడుతుంది టీమిండియా.అయితే ఇక మొదట టెస్ట్ ఫార్మాట్ తో వెస్టిండీస్ పర్యటనను ప్రారంభించబోతుంది అన్న విషయం తెలిసిందే. ఇకపోతే రేపటి నుంచి వెస్టిండీస్, భారత జట్ల మధ్య టెస్ట్ సిరీస్ ప్రారంభం కాబోతుంది. అయితే ఇప్పటికే జట్టు వివరాలను కూడా ప్రకటించింది బీసీసీఐ. ఈ నేపథ్యంలో భారత జట్టులో టెస్ట్ స్పెషలిస్ట్ బ్యాట్స్మెన్ గా పేరు ఉన్న పూజారపై అటు సెలెక్టర్లు వేటు వేశారు అన్న విషయం తెలిసిందే. ఈ విషయం కాస్త హాట్ టాపిక్ గా మారిపోయింది అని చెప్పాలి. అయితే ఇలా చటేశ్వర్ పూజారను తప్పించడం గురించి ఎంతోమంది మాజీ క్రికెటర్లు స్పందిస్తూ.. సెలెక్టర్ల తీరును తప్పుపట్టాడు. ఇక ఇటీవల ఇదే విషయం గురించి టీం ఇండియా మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు అని చెప్పాలి. పూజార అవసరం జట్టుకు ఎంతగానో ఉంది అంటూ అభిప్రాయం వ్యక్తం చేశాడు హర్భజన్ సింగ్. టెస్ట్ క్రికెట్లో పూజార సాధించిన దానిపై నాకు ఎంతగానో గౌరవం ఉంది. అతడు చాలా ఏళ్లుగా భారత జట్టుకు గొప్ప సేవలు అందించాడు. కానీ ఎందుకో అతనికి తగినంత గుర్తింపు మాత్రం రాలేదు. ఇక టీమ్ ఇండియాను బలోపేతం చేసిన మూల స్తంభాలలో పూజారా కూడా ఒకరు అని చెప్పాలి. ఇక ఇతర బ్యాట్స్మెన్లు సౌకర్యవంతంగా ఆడేందుకు అతను ఎంతగానో కష్టపడ్డాడు అంటూ హర్భజన్ సింగ్ అభిప్రాయం వ్యక్తం చేశాడు. ఇక పూజారకు మరింత గౌరవం ఇచ్చి ఉండాల్సింది అని నేను భావిస్తున్నాను. ఇలా జట్టు నుండి వేటు వేయకుండా ఉండాల్సింది అంటూ అభిప్రాయపడ్డాడు హర్భజన్ సింగ్. ఇక టీం నుంచి తొలగించిన విధానం నన్నయితే ఆశ్చర్యానికి గురి చేసింది. ఎందుకంటే పరుగులు చేయాలేని బ్యాటర్లలో అతడు ఒక్కడే లేడు. ఇదే జట్టులో అదే యావరేజ్తో చాలామంది ఆటగాళ్లు కూడా ఉన్నారు అంటూ హర్భజన్ గుర్తు చేశాడు ఏది ఏమైనా ప్రస్తుతం అతని అవసరం ఇంకా జట్టుకు ఉంది అంటూ చెప్పుకొచ్చాడు హర్భజన్ సింగ్.

## మా ఆట ఇంతే, మేము మార్చుకోం

టెస్ట్ ఫార్మాట్ ని సుదీర్ఘమైన ఫార్మాట్ గా పిలుస్తూ ఉంటారు. ఎందుకంటే పరిమిత ఓవర్ల ఫార్మట్ లోలాగా పరిమితంగా బంతులు ఉండవు. ఆడుకూన్నోళ్లకు ఆడుకున్నంత అనే విధంగా ఒక టెస్ట్ ఫార్మాట్లో అవకాశం ఉంటుంది అని చెప్పాలి.అందుకే క్రిజులోకి వచ్చిన బ్యాట్స్మెన్ తక్కువ సమయంలో ఎక్కువ పరుగులు చేయాలి అని కాదు.. ఎక్కువ సమయం పాటు క్రీజ్ లో పాతుకు పోవాలి అని భావిస్తూ ఉంటారు. ఇక



టెస్ట్ ఫార్మాట్ ప్రారంభమైన నాటి నుంచి కూడా అందరూ ఇదే ఆట తీరును కొనసాగిస్తున్నారూ. కానీ ఇటీవల కాలంలో ఇంగ్లాండ్ మాత్రం టెస్టు ఫార్మాట్ కు సరికొత్త అర్థాన్ని చెప్పింది. ఏకంగా టెస్ట్ ఫార్మాట్లో పరిమిత ఓవర్ల ఫార్మాట్ లాగా దూకుడుగా ఆడుతూ అందరిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ముఖ్యంగా ఇంగ్లాండ్కు కోచ్గా మెకళ్ళమ్ వచ్చిన తర్వాత ఈ బజ్ బాల్ అనే కొత్త విధానాన్ని ఫాలో అవ్వడం మొదలుపెట్టింది ఇంగ్లాండ్ జట్టు. అయితే ఇటీవల సిరీస్ లో భాగంగా అటు బజ్ బాల్ విధానం ద్వారా ఆస్ట్రేలియను బోల్తా కొట్టించాలని భావించిన ఇంగ్లాండ్ వరుసగా రెండు మ్యాచ్లలో ఓడిపోయింది. దీంతో ఇంగ్లాండ్ ఫాలో అవుతున్న బాల్ విధానం బెడిసి కొట్టింది అంటూ ఎంతో మంది మాజీ క్రికెటర్లు కూడా అభిప్రాయం వ్యక్తం చేశారు అని చెప్పాలి. ఇంగ్లాండ్ మాజీ క్రికెటర్లు కూడా కొంతమంది ఈ పద్ధతి సరికాదు అన్నట్లుగా మాట్లాడారు. ముఖ్యంగా తొలి టెస్ట్ మ్యాచ్ లో తొలిరోజే ఇన్నింగ్స్ ను డిక్లేర్ చేయడాన్ని ఘోర తప్పిదంగా పేర్కొంటూ ఎంతో మంది విమర్శలు గుప్పించారు. ఇక ఇటీవలే మూడో టెస్ట్ మ్యాచ్ విజయం సాధించి సిరీస్ పై ఆశలను సజీవంగా ఉంచుకున్న ఇంగ్లాండ్ కెప్టెన్ స్టోక్స్ స్పందించాడు. సిరీస్ పై ఆశలను నిలబెట్టుకున్నాం. ఇక్కడి నుంచి మళ్లీ కొత్తగా మొదలు పెట్టాలి. కానీ మా శైలి మాత్రం అదే విధంగా కొనసాగుతుంది. మేము ఆడే విధానం సరిగా ఉందని.. నేను గత వారమే చెప్పాను. అది ఎప్పటికీ మారదు. ఎప్పుడు మా ఆట తీరు ఒకేలా ఉంటుంది అంటూ చెప్పుకొచ్చాడు స్టోక్స్.

PRINTED BY **S.S PRINTING PRESS,** PUBLISHED BY **REDDY SHEKAR** ON BEHALF OF **S.S PRINTING PRESS** OWNED BY MD.ALI, PRINTED AT **S.S PRINTING PRESS** H. No 7-127, MAIN ROAD MULUGU, OPP: RTC BUS STAND, MULUGU MANDAL, MULUGU DISTRICT, PUBLISHED AT H. No 3-184 VENKATAPUR, VENKATAPUR MANDAL, MULUGU District, 506352,TELANGANA. EDITOR **REDDY SHEKAR**, TITLE CODE : **TELTEL 02048**, Ph No. 9966847463. EMAIL : TEENMAARDESK@GMAIL.COM